జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | ఆదివారం 30 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రైతన్నల్లారా.. సమస్యలన్నీ

# పరిష్కరిస్తాం

- అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని
- రాజధాని రైతులంతా ఇక ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపు
- అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కింద అంతా ఒకే జేపీసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ అన్ని సమస్యలను పరిష్కరిస్తాం
- రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరిస్తామని స్పష్టం



**అమరావతి**

రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని.. ఇందుకు అనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. శనివారం నాడు మీడియాతో సీఎం ఇష్టాగోష్టి నిర్వహించారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రాజధాని రైతులంతా ఇక ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కింద అంతా ఒకే జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించామని.. కేంద్రంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారని తెలిపారు. - మిగతా3లో



## రేపటినుంచి ఎలాంటి గందరగోళం ఉండదు

- తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు.. ఇకముందు కూడా ఉండబోవు
- కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నాం
- కానీ ఏ విషయం పైనా చర్చించలేదు
- నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ
- భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోంది
- ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

## బీసీల అభ్యున్నతికి

# రూ. 47 వేల కోట్లు

- బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా కూటమి పాలన
- బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోంది
- ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునేలా నిర్ణయాలు తీసుకుంటున్నారు
- శాశ్వత రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతిని నిర్వహించేలా ఉత్తర్వులు జారీ
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి**

బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా పాలన సాగిస్తున్నామన్ని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దొమ్మర సామాజిక వర్గీయులను దొర వంశగా సంభోదించాలని పేర్కొంటూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు ఆ సామాజిక వర్గీయులు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు నేతత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునేలా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. వాల్మీకి, వడ్డే ఓబన్న, సర్దార్ గౌతు లచ్చన్న జయంతులను రాష్ట్ర పండుగలుగా నిర్వహించామన్నారు. శాశ్వత రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతిని నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేశామన్నారు. - మిగతా3లో

## ఒక డాక్టర్, మూడు పెళ్లిళ్లు, ఒక ఉగ్రకుట్ర..

### ఢిల్లీ పేలుళ్ల సూత్రధారి షాహీన్ కథ!

- ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల కేసులో మహిళా డాక్టర్ షాహీన్ సయీద్
- రెండు విడాకుల తర్వాత మూడో భర్త ద్వారా ఉగ్రవాదంలోకి
- జైషే మహ్మద్ మహిళా విభాగానికి ఇండియా హెడ్‌గా ఆరోపణలు
- ఆమె ప్రమేయంపై నమ్మలేకపోతున్నామన్న కుటుంబ సభ్యులు





## అది సరికాదు..

### కేంద్రంపై మరోసారి సీఎం స్టాలిన్ ఫైర్

- తమిళనాడు నుంచి కేంద్రానికి ఎక్కువ రెవెన్యూ వెళ్తోంది
- కేంద్రం నుంచి మాత్రం తమిళనాడుకు తక్కువ నిధులొస్తున్నాయి
- రాష్ట్రానికి సంబంధించిన న్యాయమైన డిమాండ్లను కేంద్రం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తుంది

## ఏపీకి కొత్త సీఎస్.. 2026 మార్చి నుంచి బాధ్యతలు

- ఏపీ తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్
- 2026 మార్చి 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరణ
- ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్‌కు మూడు నెలల పదవీకాలం పొడిగింపు
- పది మంది డిప్యూటీ కలెక్టర్లకు పోస్టింగ్‌లు ఇస్తూ మరో ఉత్తర్వు

### దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో

# రెండు రోజులు భారీ వర్షాలు

- అప్రమత్తమైన ప్రభుత్వం
- రానున్న రెండు రోజులు వాతావరణం..
- ఇది ప్రస్తుతానికి కారైకల్ కి 120 కి.మీ., పుదుచ్చేరికి 220 కి.మీ., చెన్నైకి 330 కి.మీ దూరంలో కేంద్రీకతమై ఉంది
- కోస్తాతీరం వెంబడి గంటకు 45-65 కిమీ వేగంతో ఈదురుగాలులు
- దిత్వా తుపాను ప్రభావంతో రానున్న రెండు రోజులు దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం




**అమరావతి**

నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర శ్రీలంక మీదుగా కొనసాగుతున్న దిత్వా తుపాను గడిచిన 6 గంటల్లో గంటకు 10 కి.మీ వేగంతో ఉత్తరం వైపుకు కదులుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఇది ప్రస్తుతానికి కారైకల్ కి 120 కి.మీ., పుదుచ్చేరికి 220 కి.మీ., చెన్నైకి 330 కి.మీ దూరంలో కేంద్రీకతమై ఉందని తెలిపారు. తుపాను ఉత్తర-వాయువ్య దిశగా ప్రయాణిస్తూ రేపు తెల్లవారుజామునకు ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దానికి ఆనుకుని ఉన్న దక్షిణకోస్తాంధ్ర తీరాల సమీపంలోకి చేరుకునే అవకాశం - మిగతా3లో



## శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసిన దిత్వా

- 123 మంది దుర్మరణం
- మరో 100 మంది గల్లంతు
- ఆంధ్రప్రదేశ్ దక్షిణ తీరంపై కూడా తుఫాను ప్రభావం చూపనుంది



## వాట్సాప్, టెలిగ్రామ్‌కు కేంద్రం కొత్త రూల్

- వాట్సాప్, టెలిగ్రామ్ వంటి యాప్‌లకు కేంద్రం కొత్త నిబంధనలు
- ఫోన్‌లో యాక్టివ్ సిమ్ కార్డ్ లేకపోతే ఈ సేవలు పనిచేయవు
- ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకే ఈ చర్యలన్న టెలికాం శాఖ
- వెబ్ బ్రౌజర్‌లో ప్రతి 6 గంటలకు ఆటోమేటిక్‌గా లాగౌట్
- నిబంధనల అమలుకు కంపెనీలకు 90 రోజుల గడువు

# ఉదయగిరిలో 21 కొత్త టవర్లకు పచ్చ జెండా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముందడుగు..







సిగ్నల్ సమస్యల పరిష్కారము నకు అధికారులతో - ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కీలక భేటీ..
ఇంకా 20 గ్రామాలకు కొత్త టవర్ల ప్రతిపాదన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే కాకర్ల హామీ.
సిగ్నల్ లేని గ్రామాలపై ఫోకస్ టవర్ నిర్మాణానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దిశానిర్దేశం..

**వింజమూరు నవంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి, వెంకట్)** తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు, బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు మరియు ఉదయగిరి నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల ఎమ్మార్వోలతో సమగ్ర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఉదయగిరి నియోజకవర్గంలో మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు, ప్రత్యేకించి సిగ్నల్ అందని గ్రామాలపై విస్తృతంగా చర్చ జరిగింది. సెంట్రల్ గవర్నమెంట్ ప్రత్యేక పథకం కింద సంస్థ ఇటీవల చేసిన సర్వేలో మొత్తం 21 గ్రామాలలో కొత్త సెల్ టవర్‌లు నిర్మించాల్సిన అవసరం ఉన్నట్లు గుర్తించారు. ఈ వివరాలను డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ . శ్రీనివాస్ గారు, డి.ఇ కావలి శ్రీ . సాయికుమార్ గారు, డి.ఇ.సి.ఎం శ్రీ . భాస్కర్ గారు, డి.ఇ ప్లానింగ్ శ్రీ .రమేశ్ గారు మరియు ఉదయగిరి టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యురాలు శ్రీమతి తాటికొండ అనూష ఎమ్మెల్యే గారికి తెలియజేశారు. ఈ 21 టవర్‌ల నిర్మాణానికి అవసరమైన భూమి కేటాయింపు సర్టిఫికేట్‌లు మరియు సంబంధిత రెవెన్యూ శాఖ అధికారుల ఆమోదాలు త్వరగా అందించేలా సహకరించాలని వారు ఎమ్మెల్యే గారిని కోరారు. అందుకు ప్రతిస్పందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ,ఇంకా సిగ్నల్ సమస్యలు కొనసాగుతున్న సుమారు 20 గ్రామాలకు అదనంగా కొత్త టవర్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నట్లు ప్రతిపాదనలు వచ్చినట్టు తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, టవర్‌ల కోసం అవసరమైన అనుమతులు త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేకాలంలో, కి అవసరమైన భూమి మంజూరు సర్టిఫికేట్‌లు వెంటనే జారీ చేయాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు స్పష్టమైన నిర్దేశాలు చేశారు. ఉదయగిరి ప్రజలకు మెరుగైన మొబైల్ కనెక్టివిటీ అందించడమే ఈ సమావేశము యొక్క ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఈ సమావేశంలో అన్ని మండలాల ఎమ్మార్వోలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెద్ద పోలిరెడ్డి గారికి సన్మానం

**గోపవరం నవంబర్ 29( ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం నాడు వంకెల పెద్ద పోలిరెడ్డి గారిని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా నియమించిన శుభసందర్భంగా ఆయన స్వగృహంలో పుట్టాయి పల్లె పంచాయితీ గొడుగునూరు గ్రామం నుండి ఆయన బంధువులు స్నేహితులు సన్నిహితులు ఘనంగా శాలువా కప్పి గజమాల పూలదండలతో ఆయన సన్మానించడం జరిగింది ఈ పదవి పెద్ద పోలి రెడ్డి గారికి రావడం పుట్టాయపల్లి గ్రామపంచాయతీకే గర్వంగా ఉంది ఇంకా మరెన్నో పదవులు అధిరోహించాలని మన పంచాయితీ పేరు రాష్ట్ర స్థాయిలో వినిపించాలని అక్కడికి వచ్చిన వారు ఆయనను అభినందించారు. అందరి సమక్షంలో కేక్ కట్ చేసి ఆనందంతో ఈ కార్యక్రమం జరుపుకున్నారు. అందరి సమక్షంలో పెద్ద పోలిరెడ్డి మాట్లాడితూ ఈ విజయం నా ఒక్కడిదే కాదు మీ అందరిదీ మన అందరిదీ మన పంచాయతీలో ఉన్న ప్రతి ఒక్కరి విజయం మీ అందరి



అభిమానంతో పాటు నేను వైఎస్ఆర్సిపి పార్టీకి చేసిన సేవకు నన్ను ప్రత్యేకంగా గుర్తించి న వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు నాకు ఈ పదవికి ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అలాగే నా ఈ విజయం వెనక మీ అందరి సహాయ సహకారలు ఉన్నందుకు మీ అందరికీ నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. పూట్టాయిపల్లె పంచాయతీకి గొడుగునూరు గ్రామానికి బద్వేలు నియోజకవర్గం నీ కి సంబంధించి నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ మీ అందరి అభిమానంతో మీలో ఒక్కడిగా మీ తో పాటే అడుగులో అడుగు వేస్తూ ముందుకు సాగిపోతన నీ మీ అందరికీ తెలియజేస్తున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మండలం వైస్ బుట్టి నరసింహా రెడ్డి,రాజుపాలెం పంచాయతీ సర్పంచ్ పోకల వెంకటసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ పోకల రమణారెడ్డి, సీనియర్ నాయకులు బుట్టి చిదానందం రెడ్డి, సంధ్య రేడిమేడ్ షాప్ యజమాని దామోదర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి రెడ్డి,యారవ గణపతి రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శ్రీను వాసు రాజు బద్వేలు జడ్పిటిసి చిన్నపోలి రెడ్డి. పూటాయిపల్లె పంచాయితీ ప్రెసిడెంట్ జయరామిరెడ్డి. మన్యం రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బూత్ బలోపేత ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న అంకెం ఇందిరా ప్రియదర్శిని




**జి.కొండూరు:(నవంబర్ 29, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజవర్గం జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గం రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్,సతీమణి రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల ప్రకారం బూత్ బలోపేత ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం నందిగామ మండలం అడవి రావులపాడు గ్రామ పరిధిలోని బూత్ నంబర్ 67 నందు జరిగిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని గారు అబ్జర్వర్ గా పాల్గోన్నారు, ఈ సమావేశంలో 67 వ బూత్ నందు గత ఎన్నికల్లో తక్కువ మెజారిటీ రావడం పై విశ్లేషణ చేసి బూత్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు పాల్గొని,తదనంతరం 67 బూత్ లో సమస్యల గురించి తెలుసుకొని, సంక్షేమ పథకాల గురించి వివరించారు.

## బీసీల అభ్యున్నతికి రూ. 47 వేల కోట్లు

-మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలోనే దొమ్మరల ఆత్మగౌరవం పెంపొందించేలా ఆ సామాజిక వర్గీయులు దొర వంశగా పేర్కొంటూ జీవో జారీచేశామన్నారు. బీసీ భవన్ల నిర్మాణానికి నిధులు వెచ్చిస్తున్నామన్నారు. అమరావతిలో అన్నికులాలకు భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సహా గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుత బడ్జెట్‌లో బీసీల అభ్యున్నతి కోసం రూ.47 వేల కోట్లుకు పైగా నిధులు కేటాయించామన్నారు. త్వరలోనే బీసీ కుల వత్తులకు ఆర్థిక దన్ను లభించేలా ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. ఈ పథకం ద్వారా బీసీ కుల వత్తుదారులకు ఆధునిక పరికరాలు అందజేస్తామన్నారు. బీసీ బిడ్డల విద్యకు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే బీసీ అభ్యర్థులకు రెండో విడత ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్ ను వచ్చే నెల 14వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇలా అన్నివిధాలా బీసీల అభివద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. అంతకుముందు మంత్రి సవితతో దొమ్మర(దొర వంశ సామాజిక వర్గీయులు) మాట్లాడుతూ, దూషణలు, ఘర్షణల సమయంలో తమ కులాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం వల్ల తమ సామాజిక వర్గీయులు ఎంతగానో కుమిలిపోయేవారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇదే విషయం ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ దష్టికి తీసుకొచ్చామన్నారు.

## ఏపీకి కొత్త సీఎస్.. 2026 మార్చి నుంచి బాధ్యతలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయిప్రసాద్ నియమితులయ్యారు. ఆయన 2026 మార్చి 1వ తేదీ నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవీకాలాన్ని ప్రభుత్వం మరో మూడు నెలల పాటు పొడిగించింది. దీనితో ఆయన 2026 మార్చి 28 వరకు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ పొడిగింపునకు సంబంధించి జీవో నంబర్ 2230ను ప్రభుత్వం విడుదల చేసింది. మరోవైపు రాష్ట్రంలో పది మంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228ను ప్రస్తుత సీఎస్ విజయానంద్ విడుదల చేశారు. పరిపాలనాపరమైన ఈ మార్పులపై ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేయడంతో స్పష్టత వచ్చింది.

## రైతన్నల్లారా.. సమస్యలన్నీ పరిష్కరిస్తాం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు అడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సీఆర్డీఏ అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. త్వరలోనే ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తామని ప్రకటించారు. రైతు సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ వచ్చిందని.. అయితే తనతో సమావేశం తర్వాత అన్నింటిపైనా స్పష్టత వచ్చిందని వెల్లడించారు. రైతులు కూడా ఆనందంగా ఉన్నారన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించినట్లు చెప్పారు. మునిస్పాలిటీగా అమరావతి మిగిలిపోకుండా మహానగరంగా అభివృద్ధి చెందితే ఎలాంటి ఫలితాలు ఉంటాయో రైతులు అర్థం చేసుకున్నారన్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోందన్నారు. రాజధాని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్ అని స్పష్టం చేశారు. రాజధాని చుట్టపక్కల ప్రాంతాల్లో లేఅవుట్లకు అనుమతుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాగా.. టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్న సీఎం.. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అలాగే కొందరికి అక్కడికక్కడే పరిష్కారాలు చూపారు. సీఎంకు వినతులు ఇచ్చేందుకు భారీగా ప్రజలు తరలివచ్చారు. దీంతో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యాలయ సిబ్బంది సీటింగ్ ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబు ఎంతో ఓపిగ్గా ఒక్కొక్కరి వద్దకు వెళ్లి సమస్య తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు.

## దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో రెండు రోజులు భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

ఉందన్నారు. తమిళనాడు-పుదుచ్చేరి తీరప్రాంతం నుండి నైరుతి బంగాళాఖాతం వైపు శనివారం అర్ధరాత్రి నాటికి 60 కి.మీ, రేపు ఉదయానికి 50 కి.మీ, సాయంత్రానికి 25 కి.మీ కనీస దూరంలో కేంద్రీకతమై ఉండే అవకాశం ఉందని వివరించారు. మత్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. కోస్తాతీరం వెంబడి గంటకు 45-65 కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు. ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దిత్వా తుపాను ప్రభావంతో రానున్న రెండు రోజులు దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు

## దిత్వా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

: తహసిల్దార్ షేక్ ఫజిహా

సీతారామపురం తహసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు.



**సీతారామపురం నవంబర్ 29(ప్రజా జ్యోతి న్యూస్)** దిత్వా తుఫాను ప్రభావం కారణంగా సీతారామపురం మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ షేక్ ఫజిహా ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే రెండు రోజులలో తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉన్నందున, ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్వలు, వాగులు దాటకూడదని హెచ్చరించారు. కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## పడమటిరొంపిదొడ్ల ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్ డే.




**సీతారామపురం నవంబర్29(ప్రజా జ్యోతి న్యూస్)**మండలంలోని పడమటిరొంపిదొడ్ల ఎస్సీ కాలనీలో శనివారం సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుభాని పాల్గొని ప్రారంభోపన్యాసము చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత ,ప్రాంత లింగ వర్గ వయస్సు భేదాలు లేకుండా భారత దేశ ప్రభుత్వము ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిందని ప్రజలందరికీ వాక్ స్వాతంత్రపు హక్కు,మత స్వాతంత్రపు హక్కు, విద్యా స్వాతంత్రపు హక్కు,న్యాయ హక్కులు మరియు ప్రభుత్వ అధికారం పొందే హక్కు తదితర హక్కులను భారత ప్రభుత్వం ప్రజలందరికీ సమానంగా కల్పించిందని అందరూ ఈ హక్కులను పొందే స్వాతంత్రం కలదని తెలియజేశారు. ప్రతి పౌరుడు తన హక్కులను వినియోగించు కోవడం తోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అంటరాని తనాన్ని రూపుమాపాలని వీఆర్వో కేశవరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆర్ఐ సుభాని, వీఆర్వో కేశవరావు పాల్గొన్నారు.

## వైసిపి నేత సతీష్ రెడ్డిని కలిసిన సీతారామపురం వైసిపి యూత్ నాయకుడు పాలగిరి ముద్దుకృష్ణమరాజు



**సీతారామపురం నవంబర్ 29(ప్రజా జ్యోతి న్యూస్)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డిని శుక్రవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి శేఖర్ రెడ్డి తో కలిసి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి యూత్ వింగ్ జాయింట్ సెక్రెటరీ పాలగిరి ముద్దు కృష్ణంరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలగిరి ముద్దుకృష్ణమరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అన్యాయం మోసాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వైఎస్ఆర్సిపి పోరాటాలకు మద్దతును కూడగట్టేలా ప్రజలు, యువత ముందుకు రావడానికి కృషి చేయాలని సతీష్ రెడ్డి తెలిపారన్నారు. రాబోయే మూడు సంవత్సరాలు కీలకమైన రోజులని ఉదయగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేలా ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించడానికి ఇప్పటినుండే కార్యాచరణను రూపొందించి ప్రతి గ్రామంలో పర్యటిస్తూ గత ప్రభుత్వంలో జగనన్న చేసిన మంచిని వివరిస్తూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు దోపిడీ, దౌర్జన్యాలు ,అన్యాయాలను, తెలుపుతూ జగనన్నని 2029 లో మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేలా పనిచేయాలన్నారు. వైసీపీ యువ నాయకుడు మేకపాటి అభినవ్ రెడ్డి సూచనలను పాటిస్తూ ఉదయగిరి గడ్డ వైసీపీ అడ్డాగా మార్చాలని తెలిపారన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతంపై చేయాల్సిన కార్యక్రమాల గురించి పలు సూచనలు సలహాలు అందించారన్నారు.

## తాడివలస జెడ్పీహెచ్ఎస్ లో జరిగిన ఆర్థిక లావాదేవీల అవకతవకలపై విచారణ

- ప్రధాన ఉపాధ్యాయులను విచారించిన జిల్లా సహాయ విద్యాశాఖ అధికారి

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం, తాడివలస గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో చేసిన ఆర్థికపరమైన లావాదేవీలపై




జరిగిన అవకతవకలపై జిల్లా సహాయ విద్యాశాఖ అధికారి,మండల విద్యాశాఖ అధికారి ( యం.ఈ.ఓ - 1 ) విచారణ చేపట్టారు. స్థానికులు పైడి విజయరమణ రావు జిల్లా గ్రీవెన్స్ లో ఇచ్చిన పిర్యాదు మేరకు ఈ విచారణ చేపట్టారు. పాఠశాల నందు ప్రధాన ఇనుప గేటు ను,పాత ఫర్నిచర్ ను , ఎటువంటి అనుమతులు లేకుండా పి.ఎం.సి చైర్మన్ , వైస్ చైర్మన్ లకు కూడా విక్రయించడం జరిగిందని విజయ రమణ పిర్యాదు లో పేర్కొన్నారు. పి.ఎం.సి సమావేశాలు నిర్వహించకపోవడం , అకౌంట్ యొక్క వివరాలు తెలియజేయకపోవడం నిర్లక్ష్యం వహించడం , స్టాఫ్ మీటింగ్ లను నిర్వహించకపోవడం పై పలు అంశాలపై ఆయన పిర్యాదు చేశారు. దీంతో జిల్లా అధికారులు శనివారం విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిర్యాదు దారునితో పాటు పి.యం.సి చైర్మన్ , వైస్ చైర్మన్ లు , టి. అమ్మాజీ, టి అమ్మినాయుడు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయాలను అడ్డుకుంటే హత్య చేయడం దుర్మార్గం

పెంచలయ్య ను హత్య చేసిన ఆగంతకులను కఠినంగా శిక్షించాలి.

**బద్వేల్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)**యువత గంజాయి,డ్రగ్ కు బానిసలు కావద్దని, చెడు వ్యాసానాలకు గుర్రై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని తన ఆటపాటలతో యువతను చైతన్యం చేస్తున్న డివైఎఫ్ఐ నెల్లూరు నగర నాయకులు పెంచలయ్యను హత్య చేసి కిరాతకంగా చంపిన కిరాయి గుండాలను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ)బద్వేలు పట్టణ కమిటి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద గల భగత్ సింగ్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, సిఐటియు జిల్లా కార్యదర్శి కె. నాగేంద్రబాబులు మాట్లాడుతూ.... నెల్లూరు జిల్లాలోని డివైఎఫ్ఐ నగర నాయకులు ప్రజానాట్యమండలి రూరల్ కార్యదర్శి కె.పెంచలయ్య ను కిరాయి గుండాలు, గంజాయి విక్రయ ముఠా సభ్యులు దారుణంగా హత్యకు చేయడం అమానుసమని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలో గంజాయి విక్రయాలను అడ్డుకుంటామని డ్రగ్స్ అంతం చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పత్రికలకు




ప్రకటనలు విడుదల చేస్తున్నారే తప్ప ఆ దిశగా పోలీస్ శాఖ పనిచేస్తున్న దాఖలాలు కనిపించడం లేదన్నారు. ప్రతినిత్యం ఏదో ఒకచోట గంజాయి, డ్రగ్స్ సేవించి యువత రోడ్లపై తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూన్నట్లు సోషల్ మీడియాలో కథనాలు ప్రచురితం అవుతూనే ఉన్నాయని, ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం స్పందించి జిల్లాలో గంజాయి డ్రగ్స్ విక్రయాలను అడ్డుకునేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని గంజాయి అమ్ముతున్న ముఠా నాయకులను తక్షణమే అరెస్టు చేసి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పెంచలయ్య హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కె ఆదిల్ రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి బద్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు యువరాజు, నాగేంద్ర సహాయ కార్యదర్శులు సుధాకర్, భాష దళిత నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

మాజీ ఎంపీ తలారి రంగయ్య.

**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ బీ నవంబర్ 29 ( ప్రజా జ్యోతి)** అనంతపురంలో ని వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో బోయ ఆనంద్ తల్లిదండ్రులు బోయ వెంకటేశులు,బోయ వరలక్ష్మితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తలారి రంగయ్య మాట్లాడుతూ కళ్యాణదుర్గంలో జరిగిన పరువు హత్యపై మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య తీవ్రంగా స్పందించారు.ఈ ఘటనకు పాల్పడిన టీడీపీ నాయకులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని,డిమాండ్ చేశారు. మీడియాతో వివరిస్తూ బోయ ఆనంద్ హత్యకు ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఆరోపించారు.బోయ-వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన ఆనంద్‌ను బెంగళూరు నుంచి కళ్యాణదుర్గం పిలిపించి దారుణంగా హతమార్చారు.ఈ హత్య వెనుక స్థానిక టీడీపీ నేతల హస్తం ఉంది అని రంగయ్య పేర్కొన్నారు.ఈ కేసులోని నిందితులకు టీడీపీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అండదండలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ,బోయ-వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన వారు వరుసగా చనిపోతున్నా,ఈ అమానుష ఘటనలపై చంద్రబాబు ప్రభుత్వానికి ఏమాత్రం పట్టదు అని తలారి రంగయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.బాధితులకు తక్షణ న్యాయం జరగాలని,నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.కుల అహంకారంతో బోయ ఆనంద్‌ను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారు. బ్రహ్మసముద్రం మండలం యానకల్లు గ్రామానికి చెందిన బోయ ఆనంద్ ను కుల అహంకారంతో హత్య చేశారని,దానిని



ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోందని వైఎస్సార్సీపీ మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య తీవ్ర ఆరోపణలు చేశారు.అధికార పార్టీ నాయకుల అండదండలతోనే ఈ దాడులు జరుగుతున్నాయని ఆయన మండిపడ్డారు.రాష్ట్రంలో అధికార పార్టీ మద్దతుతోనే ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీలపై దాడులు, అణచివేతలు పెరిగిపోతున్నాయని, ఈ ధోరణిని ప్రభుత్వం అరికట్టాలని ఆయన తెలిపారు. కళ్యాణ దుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు అండదండలతో అక్రమాలు,దాడులు పెరిగిపోయాయని, బెల్ట్ షాపుల ద్వారా ప్రతి బాటిల్‌పై అదనంగా వసూలు చేస్తూ ఆ సొమ్ముతో విగ్రహావిష్కరణలు చేస్తున్నారని, బోయ ఆనంద్ కుటుంబానికి న్యాయం జరగాలంటే దోషులను కఠినంగా శిక్షించాలని,బాధితుడి కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం,కోటి రూపాయల నష్టపరిహారం, 5 ఎకరాల భూమి ఇవ్వాలని కోరారు.ఈ కేసును పోలీసులు నిష్పక్షపాతంగా విచారించాలని ,లేనిపక్షంలో బాధితులకు న్యాయం జరిగే వరకు న్యాయపోరాటం చేస్తామని తలారి రంగయ్య హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి యర్రంపల్లి కృష్ణమూర్తి, బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్లు పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, గోళ్ళ సూరి, కంబదూరు జడ్పీటీసీ గుద్దిళ్ళ నాగరాజు, మున్సిపల్ విభాగం అధ్యక్షులు దొడగట్ట మురళి, లీగల్ సెల్ అధ్యక్షులు రామాంజినేయులు, ఎనుములదొడ్డి సర్పంచ్ విజయ్ కుమార్,వైసీపీ సీనియర్ నాయకులు ఐపార్సపల్లి భాస్కర్, అంకంపల్లి గోపాల్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## చింతకొమ్మదిన్నె మండలం అజాద్ నగర్ బృందా వృద్ధాశ్రమంలో

# డా. క్రిష్ణ కిషోర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి నవంబర్ 29** చింతకొమ్మదిన్నె మండలంలోని అజాద్ నగర్‌లో ఉన్న బృందా వృద్ధాశ్రమంలో పేదల పాలిట పెన్నిధి, దళితబడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రముఖ వైద్య సేవకుడు గౌరవ డాక్టర్ క్రిష్ణ కిషోర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఎదురూరు బాబు మాట్లాడుతూ, డాక్టర్ కె.కె.ఆర్ యూత్ అసోసియేషన్ మరియు బుగ్గలపల్లె యూత్ ఆధ్వర్యంలో వృద్ధులకు సేవ చేయాలనే పుణ్యకార్యంతో ఈ రోజు వృద్ధాశ్రమంలో ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. డా. కిషోర్ రెడ్డి గారి సేవా తత్వమే తమకు ప్రేరణ అని చెప్పారు. ఆయన ఎన్నో నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ, పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయాలు, పుస్తకాలు, ఫీజులు అందించడంతో పాటు వారికి విలువైన సూచనలు, సలహాలు ఇస్తూ "అక్షరమే అభివృద్ధికి ఆది" అని నమ్ముతూ సేవ చేస్తున్నారు. అలాగే గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రతి జన్మదినం రోజున మెరుగ్గా చదువుతున్న పేద విద్యార్థులను దత్తత తీసుకుని చదువు కొనసాగించేలా సహాయం చేస్తున్నారని గుర్తుచేశారు. పల్లెల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సమస్యలను తెలుసుకొని కులమత వర్గాల భేదాలు లేకుండా అందరికీ అన్నగా, తమ్ముడిగా ఆప్యాయంగా పలకరిస్తూ "మానవ సేవే మాధవ సేవ" అని నమ్మి జీవించే వ్యక్తి డా. కిషోర్ రెడ్డి గారేనని కొనియాడారు. జన్మదినం సందర్భంగా అనే కొత్త నినాదాన్ని ప్రస్తావిస్తూ ఆయన ప్రతి క్షణం ప్రజల కోసం, సేవ కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని చెప్పారు.పేదలను ప్రేమతో, సేవతో గెలుచుకోవచ్చని నిరూపించిన ప్రజాసేవకుడిగా ఆయనను సత్కరించారు. డా. క్రిష్ణ కిషోర్ రెడ్డి గారు నిండునూరేళ్లు ఆయుష్షు, ఆరోగ్యం, అష్ట ఐశ్వర్యాలు పొంది, భవిష్యత్తులో రాజకీయంగా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి, ఇంకా ఎక్కువగా ప్రజాసేవ చేయాలని దేవుని




దీవెనలు కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.కె.ఆర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎదురూరు వెంకట సుబ్బయ్య, బోయినపల్లి చిరంజీవి, బిట్టి వెంకటరమణ, బి. ఉదయ్ కిరణ్, ఆర్.ఎన్. రాజా చైర్మన్, కొట్టం సుబ్బారావు జిల్లా అధ్యక్షుడు కొడవటిగంటి నాగరాజు అధ్యక్షుడు, ఎం. అంకన్న రాష్ట్ర నాయకుడు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుకు రెండు కళ్ళు లాంటివి

మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి

**బద్వేల్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)** ముఖ్యమంత్రి చంద్రబాబుకు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లాంటివని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఇన్చార్జి రితీష్ రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం కలసపాడు లోని వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు కలసపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో నూతనంగా నిర్మిస్తున్న స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనులను వారు పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అనంతరం మండల పరిషత్ కార్యాలయం నుంచి అక్కివారిపల్లెకు నూతనంగా నిర్మిస్తున్న తారు రోడ్డు పనులకు వారు భూమి పూజ చేశారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్ బీసీ బాలుర వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి అక్కడ అధికారులు చర్చించి వేగవంతంగా పూర్తి చేయాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్బి డి ఈ లక్ష్మీ మాధవి ఏఈ బాల పుల్లయ్య ఎంఈఓ మస్తాన్వలి వార్డెన్ బాలుడు కాంట్రాక్టర్ రామకృష్ణారెడ్డి మండల తెదేపా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి ఉపాధ్యక్షుడు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సాధనకారి రంతో మన్యం మల్లికార్జునరెడ్డి కొత్తపల్లి స్వామి రంగారెడ్డి బుస్కే శ్రవణ్ కుమార్ రెడ్డి సుధాకర్ షామీర్ సలీం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## దిత్వా తుఫాను ప్రభావంతో జిల్లా అధికారులను అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్



**నవంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజాజ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** దిత్వా తుఫాన్ ప్రభావం జిల్లాపై కూడా ఉండనుండడంతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. దిత్వా తుఫాను పరిస్థితులను ఎదుర్కొనే చర్యలు, సంసిద్ధతపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా స్థాయి అధికారులతో శనివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై తగు సూచనలు చేశారు. అత్యవసర సహాయ సమాచార నిమిత్తం 29-11-2025 నుండి 04-12-2025 వరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కంట్రోల్ రూంలో 21 మంది సిబ్బందికి 3 షిఫ్టుల్లో 24/7 విధులను కేటాయించడం జరిగిందన్నారు. అలాగే కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 - 246344 ఆర్డీవో కార్యాలయం, కడప : 08562 - 295990 ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు : 9502836762 ఆర్డీవో కార్యాలయం, బద్వేలు : 6301432849 ఆర్డీవో కార్యాలయం, పులివెందుల : 9849904111 పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబర్లతో పాటు ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయాలకు కూడా ఫోన్ ద్వారా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## పెయింటర్స్ కాలనీ మునిసిపల్ పార్కు ఆధునీకరణకు శంకుస్థాపన



**బాపట్ల నవంబర్ 29 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 31వ వార్డు పెయింటర్స్ కాలనీ మునిసిపల్ పార్కు ఆధునీకరణ పనులకు శనివారం శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశాల మేరకు కమిషనర్ జి. రఘునాధ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పార్కును మరింత అందంగా, ప్రజలకు అనువుగా తీర్చిదిద్దే దిశగా సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసి పార్కును ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ యస్.యస్.ఆర్. కృష్ణా రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుడి కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే ని సన్మానించిన కుటుంబ సభ్యులు

ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే అమిలినేని





**కళ్యాణదుర్గం: ప్రతినిధి మంజు నవంబర్ 29 (ప్రజా జ్యోతి)** తెలుగుదేశం పార్టీ నాయకుడు, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుడు గన్నే పురుషోత్తం ఆకస్మికంగా మృతి చెందడంతో వారి కుమారుడి చదువు కోసం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పూర్తి బాధ్యత తీసుకుని కాలేజ్ ఫీజు మొత్తం చెల్లించారు.. దీంతో తమ కుమారుడి చదువుకు సహకరించినందుకు పురుషోత్తం భార్య నిర్మల, సోదరి గంగరత్న కుమారుడు, కుమార్తె ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారిని కలసి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మాయికి కూడా చదువుకు అవసరం ఉంటే తప్పకుండా చదివిస్థానని భరోసా ఇచ్చారు.. ఇక ఉదయం నుంచి ఎమ్మెల్యే కార్యాలయానికి వివిధ కారణాలతో వస్తున్న ప్రజల సమస్యలను వింటూ అక్కడికక్కడే అధికారులతో మాట్లాడుతూ వారి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నారు..

## ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ .

ఎపిసి వెంకటసుబ్బయ్య ..



**సీతారామపురం నవంబర్ 29(ప్రజా జ్యోతి న్యూస్)**సీతారామపురంలోని ఆదర్శ పాఠశాలను జిల్లా ఏపీసీ వెంకటసుబ్బయ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికల వసతి గృహంలోని విద్యార్థులను అక్కడ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మెనూ ప్రకారం భోజనం, బాత్రూంల పరిశుభ్రత, విద్యార్థులపై సిబ్బంది పనితీరు అడిగి ఆరా తీశారు. బాలికల వసతి గృహంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సమయం దగ్గర పడుతుండటంతో వార్డెన్లు ప్రతిరోజు ఉదయం సాయంకాలం స్టడీ అవర్స్ నిర్వహించాలని తెలిపారు . వసతి గృహంలోని విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలాగా పనిచేయాలని తెలిపారు.

## సీతారాంపురం బస్ స్టేషన్ ఆధునీకరణ పనుల పరిశీలన.




**సీతారామపురం నవంబర్ 29(ప్రజా జ్యోతి న్యూస్)**మండల కేంద్రంలోని బస్ స్టేషన్ ను నెల్లూరు జిల్లా రీజినల్ మేనేజర్ షేక్ షామిమ్ ఆధునీకరణ పనులను పరిశీలించారు .బస్టాండ్ ప్రాంగణమంతా పరిశీలించి ఏ ప్రాంతంలో ఏమి ఏర్పాటు చేయాలి అనే ప్రణాళికను ఆర్టీసీ అధికారులకు వివరించారు. త్వరగా ఆధునికరణ పనులు ముగించి వీలైనంత త్వరలో బస్ స్టేషన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు .ఈ ప్రాంతం నుండి త్వరలో బస్సులు నడుపుతామని ఆమె పేర్కొన్నారు.మండల ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఉదయగిరి డిపో డిసిఎం కె. రమేష్ కుమార్, ఏఎంటి నాగభూషణం ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులంతా సమిష్టిగా ఉద్యమాలు చేసి పోరాడితే హక్కులను సాధించవచ్చు







రాబోయే తరంలో 80%రోబోలే పనిచేస్తాయి.
డా.కలిదిండి రామచంద్రరాజు.

**పోడూరు,నవంబర్ 29 ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** కార్మికులంతా సమిష్టిగా ఉద్యమాలు చేసి పోరాడితే హక్కులను సాధించవచ్చునని సిఐటియు జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రముఖ వైద్యులు విద్యావేత్త డా. కలిదిండి రామచంద్రరాజు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ స్థానిక శ్రీలక్ష్మీ జనార్ధన స్వామి కళ్యాణ మండపంలో శనివారం రెండు రోజులపాటు జరిగే సిఐటియు జిల్లా 13వ మహాసభలు మొదటి రోజు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ముందుగా సీఐటీయూ జెండాను జిల్లా కార్యదర్శి జే ఎన్ వి గోపాలన్ జెండా ఆవిష్కరించాగా, నాట్యమండలి మహిళలు సీఐటీయూ గీతంతో కోలాటం నిర్వహించారు. ఈసభకు జే వి ఎన్ గోపాలన్ అధ్యక్షతన కామ్రేడ్ అమరవీరులైన సీతారామేచూరి, ఆర్ఎస్, చింతకాయల బాబురావు, అల్లూరి సత్యనారాయణ, షేక్ సాబ్జి, పొన్నాడ రాము తదితరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళర్పించారు. ఈసందర్బంగా డా. రామచంద్రరాజు మాట్లాడుతూ సమాజంలో మార్పులు వస్తున్నాయని 80% రోబోలు పనిచేయడంతో కార్మికులకు పని లేక దేశం ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందన్నారు. పాలకులు కార్మికులను వారి గుప్పుట్లో పెట్టుకొని వారి హక్కులను హరిస్తున్నారన్నారు.దేశంలో కోట్లాదిమంది కార్మికులు, ఉద్యోగులు ఉన్నా ఎందుకు ముందుకు సాగటం లేదని ప్రశ్నించారు.కార్మికులంతా సమిష్టిగా పోరాడి తమ హక్కులను కాపాడవచ్చని సూచించారు. సమస్యలు పెరుగుతున్నాయి, వాటికి వ్యతిరేకంగా ఉద్యోగ కార్మికులు కదలిక పెరిగిందని ఉద్యమాలు మరింత ప్రజలకు చేరుకోవాలన్నారు. గ్రామ సర్పంచ్ సోనీ శ్యామల మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలు అంటే అవి అభివృద్ధికి దోహదపడేవేనని అభిప్రాయపడ్డారు. కార్మికుల అభివృద్ధికి, సీఐటీయూ కి అన్ని విధాలా సహకరిస్తామన్నారు.సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రానున్న కాలంలో సమరశీల ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డగోలుగా లేబర్ కోడ్లు, రైతు నల్ల చట్టాలు, ప్రైవేటీకరణ వంటి విధానాలను అమలు చేస్తున్నాయని వీటివల్ల కార్మికులు రైతులు కట్టు బానిసలుగా మారతారన్నారు. వ్యవసాయం రైతులు చేతుల్లోంచి కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి పోయే ప్రమాదం ఉందన్నారు. రోజురోజుకీ ఉపాధి కుదిరించ బడుతుందని కార్పొరేట్ సంస్థలు పేక మేడల్లా కూలిపోవడం వల్ల లక్షల మంది ఉపాధిని కోల్పోతున్నారన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో పరిశ్రమల పేరుతో వందల వేల ఎకరాలను రైతుల చేతుల్లోంచి లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని జిల్లాలో అయితే పేదల ఇళ్ళను తొలగించే ప్రయత్నం మొదలైందని అన్నారు. రైస్ మిల్లులు, ఆక్వా రంగం దెబ్బతిని కార్మికులు రైతులు రోడ్డున పడిన పరిస్థితి జిల్లాలో ఉందన్నారు. రానున్న కాలంలో కార్మిక కర్షక ఐక్యత ద్వారా ఉద్యమాలు నిర్వహించాలన్నారు. గత ప్రభుత్వం నుంచి నేటి వరకు స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలకు ఒక్క రూపాయి వేతనం పెంచలేదని ఇది అత్యంత దారుణమైన విషయమన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని, ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేస్తామని చెప్తున్న పాలకుల మాటలు ప్రజలను మోసగించేవిగా ఉన్నాయని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సదుపాయాలు లేవని, పాఠశాలల్లో అనేక మార్పులు తీసుకొచ్చి విద్యారంగాన్ని ప్రైవేటుపరం చేసే ప్రయత్నం జరుగుతుందని వీటన్నిటిని ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గత మూడు సంవత్సరాల కార్యకలాపాల రిపోర్టును ప్రవేశపెట్టారు. ఆక్వా కార్మికులు రైస్ మిల్ కార్మికులు స్కీము వర్కర్లు మున్సిపల్ కార్మికులు ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లను తక్షణం రద్దు చేయాలని మహాసభ తీర్మానాన్ని ఆమోదించింది. తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపి మూర్తి మాట్లాడుతూ చట్టసభలలో ఉద్యోగులు కార్మికులు తరపున మాట్లాడటం జరుగుతుందని, ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకెళుతున్నామని అన్నారు. రానున్న కాలంలో జరిగే ఉద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొనే ప్రయత్నం చేస్తానని చెప్పారు. తీర్మానాల కమిటీ, మినిట్స్ కమిటీ, అర్హతల పత్రాల కోసం కమిటీలు ఏర్పాటయ్యాయన్నారు. మహాసభకు ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కె ఉమా మహేశ్వరరావు పాల్గొనగ అధ్యక్ష వర్గంగా బి వాసుదేవరావు ,అజయ్ కుమారి,సిహెచ్ లక్ష్మి,ఎం సూరిబాబు,జవ్వాది శ్రీనివాసు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పివి ప్రతాప్, కర్రీ నాగేశ్వరరావు,ఎం ఆంజనేయులు, డి కళ్యాణి, ఎండి హసీనా, సూర్నీడి వెంకటేశ్వరరావు,డి జ్యోతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పామిడి లో ప్రజా దర్బార్ నిర్వహించి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం...



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణ పంచాయతీ కార్యాలయం నందు గుంతకల్లు శాసన సభ్యులు శ్రీ. గుమ్మనూరు జయరాం గారు ఆయన తనయుడు పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ శ్రీ. గుమ్మనూరు ఈశ్వర్ గారితో కలిసి ప్రజా దర్బార్ నిర్వహించి పిర్యాదు దారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు సమస్యల పరిస్కారం కోసం వచ్చిన వారితో అర్జీలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ని పామిడి పట్టణం నందు ముఖ్యమంత్రి శ్రీ. నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలనుండి వారి సమస్యలను తెలుసుకుని వారి నుండి అర్జీలను స్వీకరించి సంబందించిన అధికారులకు సమస్యలు పరిష్కరించాలని ఆదేశించడమైనది అని తెలిపారు.ఇక్కడే పరిష్కారం అయ్యే సమస్యలు కి సంబందించిన అధికారి తో మాట్లాడి సమస్య పరిష్కారం చూపాలని అలాగే దీర్ఘ కాలిక సమస్యలు ఏవైనా ఉంటే కేంద్ర పార్టీ కార్యాలయం కి పంపడం జరుగుతుంది అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు తెలియజేశారు... ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు సంబంధిత అధికారులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## రంగనాథం అప్పలరాజు కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నేత మురళి రాజు



**కాకినాడ జిల్లా నవంబర్ 29( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )**ప్రత్తిపాడు మండలంలోని శరభవరం గ్రామంలో రంగనాథం అప్పలరాజు ఇటీవల కాలంలో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి రాజు శనివారం పరామర్శించారు. అప్పలరాజు చిత్రపటానికి పూలమాలవేసి వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబాని ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు రంగనాథం అబ్బాయి, రామదేవ్ తమ్మరావు, అమరాది బాబ్జి, పరవాడ అమ్మిరాజు, రామదేవు సత్తిబాబు, టైలర్ మహేష్, బొల్లు నాగేశ్వరరావు, యాళ్ల ఏసు, అంబటి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సర్వ లక్ష్మి నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి రూ. 50 వేల భక్తుల విరాళం.



**శిరివెళ్ళ :- ప్రజా జ్యోతి** నంద్యాల గిద్దలూరు రహదారి లో మహాదేవపురం సమీపంలో కొండల్లో వెలసిన నల్లమల అడవిలో వెలసినటువంటి శ్రీ సర్వ లక్ష్మి నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి భక్తులు రూ.50 వేలువిరాళం అందజేశారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం బయనపల్లి గ్రామ వాస్తవ్యులు సూర్పనేని కృష్ణ లచ్చమ్మ దంపతుల కుమారులు సూర్పనేని ఓబులేసు, సూర్పనేని బాల ఓబయ్య వారి ధర్మపత్ని శ్రీదేవి తదితర కుటుంబ సభ్యులు శనివారం శ్రీ సర్వ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేచర్ల నాగేంద్ర చేతుల మీదుగా శ్రీ సర్వ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానా అర్చకులైన పవన్ కుమార్ శర్మ, రంగనాయకులకు రూ. 50 వేలు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను దేవస్థానం తరుపున పట్టు శాలువలు కప్పి సన్మానం చేసి స్వామివారి తీర్థ ప్రసాదములు ఇచ్చి చిత్రపటాలను జ్ఞాపకంగా అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తుల కొంగు బంగారం విరాజిల్లుతున్న శ్రీ సర్వ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం భక్తుల నుండి విశేష పూజలు అందుకున్నారు. శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసి పోయింది . విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పవన్ కుమార్ శర్మ, రంగనాయకులు భక్తులు పాల్గొన్నారు.

## పలు సచివాలయాలను సందర్శించిన ఎంపిడిఓ

**- రైతన్న మీ కోసం , హౌసింగ్ సర్వే గురించి వివరాలు సేకరణ**
**- పలు అంశాలపై ఆదేశాలు జారీ చేసిన ఎంపిడిఓ వాసుదేవ రావు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం తోలాపి ,కనిమెట్ట గ్రామాలలో సచివాలయాలను ఎంపిడిఓ వాసుదేవరావు శనివారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం హౌసింగ్ సర్వే,రైతన్న మీ కోసం కార్యక్రమాలపై సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణ లో ఎటువంటి అలసత్వం వహించరాదని ఆదేశాలు జారీ చేశారు. బయోమెట్రిక విధానాన్ని తప్పకుండా పాటించాలన్నారు. వీటితోపాటు చెత్త సంపద నిధి కేంద్రాలను పరిశీలించారు.

## జాన్ కుటుంబానికి ఎస్పీ ఉమామహేశ్వర్ అండ



**బాపట్ల నవంబర్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో క్లాస్ ఫోర్ ఉద్యోగిగా సేవలందించిన టి. జాన్ (55) గుండెపోటుతో మృతి చెందడం పట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. నిబద్ధతతో విధులు నిర్వహించిన జాన్ ఇకలేరనే విషయం చాలా బాధాకరమని ఎస్పీ పేర్కొన్నారు. గుంటూరు బాప్జినగర్‌లో కుటుంబ సభ్యుల వద్ద ఉంచిన పార్థివ దేహానికి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడ్మిన్ ఆర్.ఐ. మౌలుద్దీన్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, అత్యవసర ఆర్థిక సహాయంగా జాన్ భార్య అంజమ్మకు ఒక లక్ష రూపాయల నగదును అందజేశారు. జాన్ కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తుందని, ప్రభుత్వం నుండి అందాల్సిన ప్రయోజనాలు త్వరితగతిన చేరేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఉమామహేశ్వర్ భరోసా ఇచ్చారు.

## విద్యాభివృద్ధిలో యుటిఎఫ్ పాత్ర కీలకం.

**-ఎస్ఎస్సీ మోడల్ పేపర్ ఆవిష్కరణలో డీఈవో శంషుద్దీన్.**



**బద్వేల్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)** విద్యాభివృద్ధిలో యుటిఎఫ్ పాత్ర కీలకమైనదని కడప జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ శంషుద్దీన్ పేర్కొన్నారు. శనివారం సాయం త్రం కడపలోని డీఈవో కార్యాలయం లో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ రూపొందించిన పదవ తరగతి మోడల్ పేపర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నదని, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు నిరంతరం పాటుపడుతున్నదని పేర్కొన్నారు. హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించిన సంఘంగా యుటిఎఫ్ రాణిస్తున్నదన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు విద్యార్థుల క్షేమం గురించి కూడా ఆలోచించడం ఒక్క యుటిఎఫ్ కు మాత్రమే సాధ్యమన్నారు. అందులో భాగంగానే పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రతి ఏడాది మోడల్ పేపర్ ను రూపొందించి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తుండడం అభినందనీయమన్నారు. విషయ నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, అధ్యాపకులచే తయారు చేయబడిన ఈ మోడల్ పేపర్ విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నదన్నారు. పబ్లిక్ పరీక్షల ప్రశ్నాపత్రంలో 80 శాతం వరకు మోడల్ పేపర్ లోని ప్రశ్నలే వస్తున్నాయంటే మోడల్ పేపర్ ను రూపొందించే ఉపాధ్యాయుల విషయ నైపుణ్యం అద్భుతమని కొనియాడారు. ఈ మోడల్ పేపర్స్ ను విద్యార్థులు చక్కగా చదివితే పదవ తరగతిలో అద్భుత ఫలితాలు వారి సొంతమన్నారు. పదవ తరగతి లోని అన్ని గ్రేడుల వారికి ఈ మోడల్ పేపర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. యుటిఎఫ్ చేస్తున్న ఈ కృషిని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రతి ఏడాది నిష్ణాతులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులచే మోడల్ ప్రశ్నాపత్రాలను రూపొందించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. మోడల్ పేపర్స్ కావలసినవారు 9492805708, 9848021290 నెంబర్లతో పాటు ఆయా ప్రాంతాలలోని యుటిఎఫ్ నాయకత్వాన్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శి సి.వి.రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గోపీనాథ్, బి.చంద్రశేఖర్, చిట్వేలు మండల విద్యాశాఖ అధికారులు షేక్ ఖాజా మొహియిద్దీన్, ఎం.ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న సర్పంచ్ ను పరామర్శించిన ఉమామహేశ్వర నాయుడు.



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్. బీ నవంబర్ 29 ( ప్రజా జ్యోతి)** కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ వన్నూరుస్వామి గత కొన్ని నెలలుగా అనారోగ్య కారణాల వలన శస్త్ర చికిత్స చేయించుకొని కుందుర్పి మండల కేంద్రంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను పరామర్శించి ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని అధైర్య పడకండి అండగా ఉంటామని, తెలియజేసిన కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఈ కార్యక్రమంలో భాగంగా మండల కన్వీనర్ హనుమంతరాయుడు,ఎంపీపీ కమల నాగరాజు, గ్రామ సర్పంచ్ మారుతీశ్వర రామమూర్తి, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి తలారి సత్తి,మాజీ మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, వైసీపీ సీనియర్ నాయకుడు ఎస్.కె సుదర్శన్ రెడ్డి, వార్డు మెంబర్ ఎస్, మంజునాథ, వైబి దుర్గమ్మ, శంకర, మాజీ జెడ్పిటిసి రాజగోపాల్, పెద్ద ఓబులేసు, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ అనుమేష్, మాజీ జేఏసీ కన్వీనర్ ఈ రాము, వైసీపీ నాయకులు ఇర్షాద్, లచ్చన్న, సుబ్రి తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మా లక్ష్యం



**బద్వేల్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం లోని సంఘటన్ సృజన్ అభియాన్ కమిటీ శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కన్యాకుమారి ఎంపీ విజయ్ వసంత్ గారు హాజరై నాయకులు కార్యకర్తలతో ముఖాముఖిగా వారి అభిప్రాయ సేకరణ తీసుకుని కాంగ్రెస్ పార్టీ ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ తమటం వెంకట నరసింహులు , లీగల్ సెల్ చైర్మన్ సోమశేఖర్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి, జిల్లా జనరల్ సెక్రెటరీ అచ్యుతరాజు మరియు బద్వేల్ పట్టణ అధ్యక్షుడు పగడాల నరసింహ , పోరుమామిళ్ల మండల పార్టీ అధ్యక్షుడు అన్వర్ , బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడుగ్ సుధాకర్ రెడ్డి , బి.కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు గురప్ప , కాశి నాయన మండల పార్టీ అధ్యక్షుడు ఖాజవల్లి, అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు గంగయ్య ,గోపవరం మండల పార్టీ అధ్యక్షుడు సాంబయ్య, మహిళా నాయకురాలు సుబాన్ బి, కాంగ్రెస్ పార్టీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న రామిరెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ నిధులు గోల్‌మాల్..







**దుగ్గిరాలపాడు గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగం.**

**బిల్లులు, ఎంబీ రికార్డుల్లేవు.. ఓచర్లు ఉండవు.**

**పంచాయతీ రికార్డులన్నీ స్వాధీనం చేసుకున్న అధికారులు.**

**వైసీపీ సర్పంచ్ జడ రాంబాబు కి,కార్యదర్శి రామకృష్ణ కు షోకాజ్ నోటీసులు జారీ.**

**జి.కొండూరు:(నవంబర్ 26, ప్రజా జ్యోతి రిపోర్టర్):** జి.కొండూరు మండల పరిధిలోని దుగ్గిరాలపాడు గ్రామ పంచాయతీ నిధులు గోల్‌మాల్ అయ్యాయి. వివరాలు ప్రకారం..... దుగ్గిరాలపాడు గ్రామంలో గత ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా గ్రామానికి మేలు జరుగుద్దన్న ఉద్దేశంతో గ్రామ ప్రజలందరూ ఏకతాటి పైకి వచ్చి సర్పంచ్ గా జడ రాంబాబును గెలిపించుకోగా....జడ రాంబాబు రైతు భరోసా సంక్షేమ పథకాలలో సైతం లంచాలు వసూలు చేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గ్రామానికి మేలు చేయకపోగా ఇసుక,మట్టి,గ్రావెల్ వంటి వాటిలో కూడా వాటాలు తీసుకున్నారని, పంచాయతీ నిధులు దుర్వినియోగం అయినట్టు ఉప సర్పంచ్ కోపూరు రాంబాబు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా అయన పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ...సుమారు 18 లక్షలు వరకు పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని వీటిపై సంబంధిత అధికారులు సర్పంచు మరియు కార్యదర్శులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉప సర్పంచ్ కోపూరు రాంబాబు కోరారు.వీరి వద్ద నుండి దుర్వినియోగం అయిన సొమ్మును రికవరీ చేసి గ్రామపంచాయతీని ఆదుకోవాలని ఉప సర్పంచ్ రాంబాబు కోరారు.గత రెండు నెలలుగా అధికారులు రికార్డులు మొత్తం స్వాధీనం చేసుకొని ఎటువంటి సమాచారం ఇవ్వలేదని ఆయన అన్నారు.దీనిపై కలెక్టర్ ని మరియు పంచాయతీరాజ్ (డి ఎల్ పి ఓ ) మరియు ఎంపీడీవో ను సంబంధిత అధికారుల వివరణ కోరగా....ఈ నిధులు మొత్తం పంచాయతీ కార్యదర్శి అకౌంట్లోకి వెళ్లాయని ఎంత మేరకు ఈ నిధులు దుర్వినియోగం అయ్యాయి అనేది త్వరలో నీగ్గు తేల్చి వెల్లడిస్తామని సంబంధిత అధికారులు తెలియజేయడం జరిగిందని,పంచాయతీ సర్పంచ్ జడ రాంబాబు కి మరియు గ్రామ కార్యదర్శి కి సోకాజ్ నోటీసులు అందించామని వీటిపై వివరణ కోరమని అధికారులు తెలియజేశారని,ఉప సర్పంచ్ కోపూరు రాంబాబు తెలిపారు. ఈ విషయంపై.... ప్రజా జ్యోతి విలేకరి దుగ్గిరాలపాడు గ్రామ సర్పంచ్ జడ రాంబాబుని వివరణ కోరగా... ఈ విషయంపై జడ రాంబాబు మాట్లాడుతూ... ఎవరు ఏమి రాసుకుంటారో...రాసుకోండి... నన్ను ఎవరు పీకేది ఏమీ లేదు... నేను గ్రామంలో లైట్లుకు, రహదారులకు... పంచాయతీ ద్వారా ఎంతో ఖర్చు పెట్టానని, ఈ తరుణంలో... 24 లక్షలు నా ద్వారా అవినీతి జరిగినట్లు కొందరు అవాకులు-చవాకులు పేల్చుతున్నారని, వాళ్లు అలా మాట్లాడడానికి కారణం "మైలవరం నియోజవర్గ ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ "ప్రధాన కారణమని, జడ రాంబాబు ఆరోపించారు.ఒకవేళ ఎమ్మెల్యే వసంత కు చేతనైతే...జోగి రమేష్ పై కక్ష సాధింపు చర్యలు సాధించాలి కానీ, గ్రామ సర్పంచ్ నా పై కక్ష సాధింపు చర్యలు తగదన్నారు.ఎమ్మెల్యే వసంత చిల్లర రాజకీయ నాయకుడని,కేవలం 10వ తరగతి చదువుకున్న వ్యక్తి అంతకంటే ఏమి చేయగలడని పరుషంగా మాట్లాడారు.వచ్చే డిసెంబర్ నుండి నా చెక్కు పవర్ రద్దు అవుతుందని, నన్ను ఎవరు ఏమీ చేయలేరని,ప్రతి దానికి బిల్లు ఉందని, ఆన్లైన్ ద్వారా చేసిన పనులకు బిల్లులు ఉన్నాయని, ఆవేశంగా తెలిపారు. అలాగే పలు దినపత్రికలలో నా పై న్యూస్ వచ్చినంత మాత్రాన నన్ను ఎవరు ఏమీ చేయలేరని, ఎమ్మెల్యే వసంత చేతగాని ఎమ్మెల్యే అని, అవకాశ వాది ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అని జడ రాంబాబు తెలిపారు.నా మీద అభియోగం చేసే ఉప సర్పంచ్ కోపూరు రాంబాబు వాడు వార్డ్ నెంబర్ గా కూడా గెలవలేదని, అలాంటి వాడిని పదివేల రూపాయలు ఖర్చు పెట్టి వార్డ్ నెంబర్ గా గెలిపించింది కూడా నేనే అని జడ రాంబాబు తెలిపారు.ఎవరేమి చేసిన.... ఏమన్నా నన్నెవరూ ఎవరు ఏమి పీకలేరని ధీమా గా దుగ్గిరాలపాడు గ్రామ సర్పంచ్ జడ రాంబాబు తెలిపారు.

## వైసిపి మండల గ్రామ కమిటీల నియామక సమావేశం




**నవంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మున్సిపాలిటీ 27వ వార్డు క్లస్టర్ -4 నందు జరిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గం మండల అనుబంధ మరియు గ్రామ కమిటీల నియామక సమావేశంలో పాల్గొని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, అలాగే ఖాజా మొహిద్దిన్ కడప జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, 28వ వార్డు కౌన్సిలర్ పాతకోట ముని వంశీధర్ రెడ్డి అంగన్వాడీల అధ్యక్షురాలు గజ్జల కళావతి అలాగే ఆ క్లస్టర్ల అబ్జర్వర్లు యూనిట్ మెంబర్లు పాల్గొన్నారు.

## యువజన విభాగ అధ్యక్షుడిగా నవీన్ వర్మ



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,నవంబర్ 29 :**మండల వైసీపీ యువజన విభాగ అధ్యక్షుడు గా చేకూరి నవీన్ వర్మను పోలవరం నియోజకవర్గ ఇంచార్జ్ తెల్లం బాలరాజు నియమిం చారు.యువతను పార్టీ వైపు తిప్పటంలో,పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ ముందుకు వెళ్తున్న విషయం జిల్లా నాయకుల దృష్టిలో ఉండటంతో వివాదాలకు దూరంగా ఉండే నవీన్ వర్మ కు మంచి పేరు ఉండటంతో యువజన విభాగం అధ్యక్షుడు గా నియమించారు.ఈ సందర్భాగా నవీన్ వర్మ మాట్లాడుతూ,యువజన విభాగ అధ్యక్షులుగా నామీద నమ్మకం ఉంచి నన్ను ఎంపిక చేసినందుకు నా బాధ్యతని సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు.మండలంలో ఉన్న యువతని అంత కూడా గట్టి పార్టీ గెలుపుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కు,పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తెల్లం బాలరాజుకు, కుక్కునూరు మండల పార్టీ అధ్యక్షులు తాండ్ర రాజేష్ కి ధన్యవాదములు తెలియజేశారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన ర్యాలీ




**కుక్కునూరు,ప్రజా జ్యోతి,నవంబర్ 29 :** కుక్కునూరు తహశీల్దార్ రమేష్ బాబు ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, అనంతరం ర్యాలీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తహశీల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ ,కేంద్ర పథకాలను,రాష్ట్ర పథకాలను అలాగే నిధులను ఏ విధంగా ఖర్చు పెట్టారు అనే విషయాలపై సామాన్య ప్రజానీకం కూడా సులభంగా తెలుసుకునే విధంగా 2005 లో సమాచార హక్కు చట్టాన్ని అనే బ్రహ్మాస్త్రాన్ని చట్టం ద్వారా రూపొందించారని, ఇప్పటికే చట్టం ఏర్పడి 20 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా సామాన్య ప్రజానికంలో కూడా చైతన్యం తీసుకురావడం కోసం చట్టాలపై అవగాహన కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ రమేష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో సాయి, కార్యాలయ సిబ్బంది,వివిధ పార్టీల రాజకీయ నాయకులు, పౌరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా అభివృద్ధి సాధిద్దాం:







**కలిగిరి మండలంలో గ్రామ కమిటీ సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్.**

**గ్రామాభివృద్ధి మా లక్ష్యం: ఎమ్మెల్యే కాకర్ల సురేష్..**

**పార్టీ బలోపేతం గ్రామాల పురోగతి: కలిగిరి మండలంలో టిడిపి గ్రామ కమిటీల ఏర్పాటు**

**గ్రామ సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం-ఎమ్మెల్యే కాకర్ల సురేష్.**

**లక్ష్మీపురం- వల్లేటివారి పాలెం గ్రామంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల..**

**కలిగిరి నవంబర్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి,వెంకట్)**కలిగిరి మండల పరిధిలోని పలు పంచాయతీలలో నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశాల్లో ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు పాల్గొని గ్రామాల అభివృద్ధి, పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా ముందుకు రావాలనే పిలుపును ఆయన అందించారు. అభివృద్ధి పథంలో గ్రామాలు దూసుకెళ్లాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.శుక్రవారం నాడు కలిగిరి మండలంలోని కావలి ముస్తాపురం, లక్ష్మీపురం పంచాయతీలలో టిడిపి గ్రామ కమిటీల ఏర్పాటు కోసం జరిగిన సమావేశాలకు శ్రీ కాకర్ల సురేష్ గారు హాజరయ్యారు. ఈ కార్యక్రమములో ముందుగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి నిస్వార్థంగా పనిచేసిన బూత్ ఏజెంట్లు, పార్టీ కార్యకర్తలు, గ్రామ నాయకులు, అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న నాయకులను ఎమ్మెల్యే స్వయంగా అభినందించారు. వారి సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.తదుపరి గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు, గ్రామంలో మౌలిక వసతుల గురించి, సీసీ రోడ్ల అవసరం, తాగునీటి సమస్య, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు వంటి విషయాలను గ్రామ ప్రజలు వివరించారు.వాటిని శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే ఈ సమస్యల పరిష్కారానికి అత్యంత వేగంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలు, అభివృద్ధికి సంబంధించిన అంశాలు తక్షణమే సంబంధిత అధికారులకు తెలియజేస్తామని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు. అనంతరం టిడిపి మండల నాయకులు, గ్రామ నాయకుల సమక్షంలో ప్రతి పంచాయతీలో గ్రామ కమిటీలను సక్రమంగా ఎంపిక చేసి ఏర్పాటు చేశారు. పార్టీ బలోపేతం కోసం బాధ్యతలు స్వీకరించిన కొత్త కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం అదే గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలును గమనిం చేందుకు భాగంగా, ప్రతి రైతు కుటుంబంతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు గురించి తెలుసు కున్నారు.ప్రత్యేకంగా, అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడతగా 7 వేల రూపాయల ఆర్థిక సహాయం రైతుల ఖాతాల్లో జమయ్యిందా?లేదా? అన్న విషయంపై ఎమ్మెల్యే గారు స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి రైతులను ప్రశ్నిస్తూ వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా గ్రామంలోని అందరూ రైతులు ఏకగ్రీవంగా స్పందిస్తూ ం తమకు అన్నదాత సుఖీభవ మొత్తం సమయానికి అందిందని, అందిన నిధులు వ్యవసాయ పనుల్లో కొంతమేర ఆర్థిక భరోసాగా నిలిచాయని తెలిపారు. పంట సాగు కోసం అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ ఖర్చులకు ఈ సాయం ఎంతో ఉపయుక్తమైందని వారు హర్షం వ్యక్తం చేశారు.రైతుల సమస్యలను శ్రద్ధగా విని, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకునేందుకు అధికారులకు సూచిస్తామని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. రైతుకు అండగా నిలబడటం తనకు ఎల్లప్పుడూ ప్రాధాన్యతేనని తెలిపారు.గ్రామాభివృద్ధి లక్ష్యంగా తీసుకున్న ఈ కార్యక్రమం ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంప్రజలు కలిసి పనిచేస్తే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మరోసారి స్పష్టం చేశారు.

## పెరిగిన శ్రీచరణీ క్రేజ్



**నవంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** సీజన్ సీజన్ కు స్థాయి పెంచుకుంటున్న మహిళల ప్రీమియర్ లీగ్ లో.. క్రికెటర్ల వేలం ధర కూడా పైపైకి వెళ్తోంది. ఈ నెలలోనే వన్డే ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో సభ్యురాలైన ఆల్రౌండర్ దీప్తి శర్మ.. లీగ్ వేలం చరిత్రలోనే అత్యధిక ధర పలికింది. తన పాత జట్టు యూపీ వారియర్స్ ఆమెను రూ.3.2 కోట్లకు సొంతం చేసుకోవడం విశేషం. న్యూజిలాండ్ ఆల్రౌండర్ అమేలియా కెర్ సైతం రూ.3 కోట్ల క్లబ్బులో చేరింది. తెలుగ మ్మాయి శ్రీ చరణి లీగ్ లో కోటీశ్వరురాలైంది. ఆమె రూ.1.3 కోట్లు పలికింది.

### శ్రీచరణికి డిమాండ్

దీప్తితో పాటు వన్డే ప్రపంచకప్ లో విశేషంగా రాణించిన తెలుగమ్మాయి శ్రీచరణికి కూడా మంచి డిమాండ్ వచ్చింది. ఈ ఎడమచేతి వాటం స్పిన్నర్ను దిల్లీ క్యాపిటల్స్ రూ.1.3 కోట్లకు చేజిక్కించుకుంది. శ్రీచరణి కనీస ధర. రూ.30 లక్షలే. నిరుడు ఆమె రూ. 55 లక్షలకే దిల్లీకి ఆడింది. దక్షిణా ఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ (రూ. 1.1 కోట్లు), వెస్టిండీస్ బ్యాటర్ షినెల్ హెన్రీ (రూ.1.3 కోట్లు), స్నేహ్ రాణా (రూ.50 లక్షలు)ను కూడా దిల్లీ సొంతం చేసుకుంది. మరోవైపు న్యూజి లాండ్ స్టార్ సోఫీ డివైన్ ను గుజరాత్ జెయింట్స్ రూ.2 కోట్లకు తీసుకుంది. భారత పేసర్ రేణుక సింగ్ (రూ.60 లక్షలు) కూడా ఆ జట్టుకే వెళ్లింది.

# ముంచుకొస్తున్న ముప్పు.. ఏపీ, తమిళనాడుకు రెడ్ అలర్ట్.. శ్రీలంకలో 50మంది మృతి..




**నవంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం దిట్వా తుఫానుగా మారి భారత్ వైపు దూసుకొస్తుంది. శ్రీలంకలో బీభత్సం సృష్టించిన ఈ తుఫాను, నవంబర్ 30న తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్ తీరాలను తాకే అవకాశం ఉంది. వాతావరణ శాఖ భారీ వర్షాల నేపథ్యంలో రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లు జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం, దిత్వా తుఫానుగా మారి వేగంగా తీరాల వైపు కదులుతోంది. ఈ తుఫాను శ్రీలంకలో బీభత్సం సృష్టించింది. తుఫాన్ వల్ల 50 మందికి పైగా మరణించగా.. అనేక మంది గల్లంతయ్యారు. ఇప్పుడిది భారత్‌వైపు దూసుకొస్తుంది. ఈ తుఫాను నవంబర్ 30 తెల్లవారుజామున తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్ తీరాలను తాకే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ పలు రాష్ట్రాలకు అత్యవసర హెచ్చరికలు జారీ చేసింది. ఐఎండీ నివేదిక ప్రకారం.. దిత్వా తుఫాను గత 6 గంటల్లో గంటకు 7 కి.మీ. వేగంతో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతోంది.

### భారీ వర్షాల హెచ్చరికలు

తుఫాను ప్రభావంతో పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. నవంబర్ 30 వరకు తమిళనాడు, పుదుచ్చేరి తీరప్రాంతంలో అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. నవంబర్ 29 నుండి డిసెంబర్ 1 వరకు ఏపీ, యానాం, రాయలసీమ ప్రాంతాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా నవంబర్ 30న దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, తీరప్రాంత రాయలసీమలో అతి భారీ వర్షాలు ఉంటాయి. కేరళలో 29న భారీ వర్షాలు, అలాగే కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో 29, 30న ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

### రెడ్ ఆరెంజ్ అలర్ట్

భారీ వర్షాల నేపథ్యంలో పలు జిల్లాలకు ఐఎండీ రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది. పుదుచ్చేరి, కడలూరు, మైలాడుతురై, విల్లుపురం, చెంగల్‌పట్టు జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా నవంబర్ 30న తమిళనాడు, ఏపీకి రెడ్ అలర్ట్ ఇష్యూ చేశారు. ఏపీలోని తిరుపతి, చిత్తూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అదేవిధంగా తమిళనాడు, పుదుక్కోట్టై, తంజావూరు, తిరువారూర్, నాగపట్నం, చెన్నై, కాంచీపురం, తిరువళ్లూరు, రాణిపేట్ తదితర జిల్లాలు, కారైకల్ ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు శ్రీలంక ఎదుర్కొంటున్న ఈ సంక్షోభ సమయంలో మానవతా సహాయం అందించడానికి భారత్ ముందుకొచ్చింది. ఆపరేషన్ సాగర్ బంధును ప్రారంభించింది.

## మైదుకూరు పోలీసుల ఆకస్మిక దాడుల్లో సరైన నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్



**నవంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** నెంబర్ ప్లేట్లు లేని అలాగే సరైన నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై మైదుకూరు అర్బన్ పోలీసుల ఆకస్మిక దాడులు, 21 వాహనాలు పట్టివేత. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాలతో మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు అర్బన్ పోలీసులు ఆకస్మిక దాడులు జరిపి సరైన నెంబర్ ప్లేట్ లేని అలాగే నంబర్ ప్లేటు లేని 21 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ వద్ద ఉంచి వారందరికీ ట్రాఫిక్ నియమాల పై అవగాహన కల్పించి, సరైన నెంబర్ ప్లేట్లు లేకుండా తిరగరాదని అలా తిరిగిన యెడల నేరం అవుతుందని, విధిగా హెల్మెట్ ధరించాలని తెలియజేయడం అయినది. అలాగే సరైన నంబర్ ప్లేట్ అమర్చిన తరువాత మాత్రమే ద్విచక వాహనాలు అప్పగించడం అయినది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సుబ్బారావు అలాగే సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా లింగాల మండలం ఉపాధ్యాయుల ఆటల పోటీలు

**నవంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** లింగాల మండల కేంద్రంలోని ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆట స్థలంలో 29 వ తేదీ శనివారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.ఐ అనిల్ కుమార్ అలాగే మండల విద్యాశాఖ అధికారులు సి.విశ్వనాథరెడ్డి ఏం.ఇ.వో –,బి రామకృష్ణయ్య ఏం.ఇ. ఓ –2 ఆధ్వర్యంలో పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ పోటీలు ప్రారంభించడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్. ఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ శారీరిక దృఢత్వం అందరికీ అవసరం అని అనిల్ కుమార్ మాట్లాడుతూ శారీరిక దృఢత్వం, మానసిక ఉల్లాసం అందరికీ అవసరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం అవసరం అంతేకాక మండలాలలో పాఠశాలలోని విద్యార్థుల భద్రత గురించి మాట్లాడడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి– రామకృష్ణయ్య గారు పాఠశాల భద్రతల భాగంగా అమ్మాయిల గురించి వారి భద్రత గురించి పాఠశాలలో తీసుకోవలసిన అమ్మాయిల భద్రత విషయములో పోలీసు వారి సహకారం తీసుకుంటామని



తెలియజేయడం జరిగింది. ఏం. ఇ. ఓ –01 విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ మానసిక శారీరక ఉల్లాసానికి క్రీడలు ప్రభుత్వం నిర్వహించడం మనం భాగస్వాములు కావడం చాలా సంతోషమని తెలిపారు. మండలంలోని పురుష ఉపాధ్యాయులను రెండు టీములుగా విభజించి క్రికెట్ పోటీ నిర్వహించడం జరిగింది. అలాగే మహిళా ఉపాధ్యాయులకు త్రోబాలు పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో సెలెక్ట్ కాబడిన ఉపాధ్యాయులు క్రికెట్ మరియు త్రో బాల్ ఆటలు డిసెంబర్ మాసంలో 13,14 తేదీలలో పులివెందుల పులివెందుల తేదీలలో డివిజన్ స్థాయిలో జరుగు పోటీలలో పాల్గొంటారని పాల్గొంటారని మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కె విక్టర్ తెలిపారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయండి





పార్టీ క్లస్టర్ యూనిట్ బూత్ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించిన గుమ్మనూరు నారాయణ స్వామి, రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి

**గుంతకల్లు (ప్రజా జ్యోతి) నవంబర్ 29 :** స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం తెలిపారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజవర్గం కు చెందిన క్లస్టర్,యూనిట్, బూత్ స్థాయి నాయకులతో గుమ్మనూరు నారాయణ స్వామి సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా క్లస్టర్ యూనిట్, బూత్ స్థాయి నాయకులతో గుమ్మనూరు నారాయణ స్వామి, రామ్మో హన్ చౌదరి, పురుషోత్తం మాట్లాడి వారి యొక్క అభి ప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతు ముఖ్యంగా పార్టీ కార్యకర్తలు,నాయకులు తమ విధులను శ్రద్ధగా నిర్వహించా లి."పార్టీలో పదవి దక్కడం కూడా గౌరవప్రదమైన అంశం" అని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్య కర్తకు పార్టీలో గుర్తింపు తప్ప కుండా దక్కుతుంది., ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల్లో నుండి బయ టకు తీసుకువస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ ఒక తాటి పై నడిపిస్తున్నారని, చంద్రబా బు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన వన్నె చేకూరుతోందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వంటి సేవలను ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు చేర్చాలని సూచించారు. "బూత్ కన్వీనర్లు, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులు గ్రామ, మండల, పట్టణ స్థాయి నాయకులు పార్టీకి వెన్నెము కలు. ప్రతి ఒక్కరూ సమర్థవం తంగా పని చేస్తే పార్టీ బలోపే తం అవుతుంది, ప్రజా విశ్వాసం మరింత బలపడు తుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ముక్కన్న గారి గుణశేఖర్,సొసైటీ బ్యాంక్ చైర్మన్ తలారి మస్తానప్ప, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, మండల కన్వీనర్ రామన్న చౌదరి ,క్లస్టర్ ఇన్చార్జిలు కృపాకర్, అంజి, మైనార్టీ నాయకులు గుజిరి మహమ్మద్ ఖాజా, అంజలీదేవి,రాయల్ వెంకటేష్, ఎన్. రవి కుమార్, షంశు, మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో విద్యార్థినుల భద్రత, సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

పాలకొల్లు ప్రభుత్వ కళాశాలలో వెయిటింగ్ హాల్ కు మంత్రి నిమ్మల రామానాయుడు శంఖుస్థాపన.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 29.** విద్యాసంస్థల్లో విద్యార్థినుల భద్రత, సౌకర్యాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. స్థానిక ఏ యస్ యన్ యం ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో విద్యార్థినులకు సౌకర్యాలను పెంచడం లక్ష్యంగా రూ. 34 లక్షల వ్యయంతో నిర్మించనున్న విద్యార్థినుల వెయిటింగ్ హాల్కు మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం శంకుస్థాపన చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా టి రాజరాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జలవనరుల శాఖామాత్యులు డా నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ కళాశాలలో నిర్మిస్తున్న వెయిటింగ్ హాల్ నిర్మాణం పూర్తయ్యే సరికి విద్యార్థినులకు ఉన్న సదుపాయాలు మరింత





మెరుగవుతాయని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ టి. రాజ రాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థినుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక వసతులతో కూడిన వెయిటింగ్ హాల్ అవసరం ఉందన్నారు. కళాశాల తరపున ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ , ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ శ్రీ కె భద్రాచలం, అకాడమిక్ కోఆర్డినేటర్ డా వి యామిని, డిసిప్లిన్ కమిటీ కన్వీనర్ డా బూసి వెంకటస్వామి,స్టూడెంట్ కౌన్సిల్ కన్వీనర్ డా సిహెచ్ ఉషారాణి, , అధ్యాపకులు డాక్టర్ వి. విజయలక్ష్మి, కే శివకృష్ణ ,పి శ్రీనివాసరావు, జీడి శ్రీనివాస్,కె పార్థసారథి బి రమేష్ కుమార్ ,వి శిరీష ఇతర అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# డోన్ ప్యాపిలి మండలాల్లో నీటి వనరుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా
డోన్ ఎమ్మెల్యే తో కలిసి కలెక్టర్ చెరువుల సందర్శన

**డోన్ ప్రజాజ్యోతి న్యూస్** డోన్ నియోజకవర్గంలో సాగు నీరు, తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డితో కలిసి హెచ్ఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ ద్వారా నీటితో నింపబడిన డోన్, ప్యాపిలి మండలాల్లోని అబ్బిరెడ్డిపల్లి, వెంగలాంపల్లి, పిఆర్ పల్లి, గుడిపాడు, చంద్రపల్లి హుసేనాపురం గ్రామాలకు సంబంధించిన చెరువులు, ట్యాంకులను విస్తృతంగా పరిశీలించారు. డోన్ మండలంలోని వెంకటాపురం తుమ్మల చెరువు వద్ద ప్రత్యేక జలహారతి కార్యక్రమాన్ని ఎమ్మెల్యేతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో ముచ్చటిస్తూ వారి సాగు అవసరాలు, నీటి అందుబాటు, స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. రైతుల అభ్యర్థనలకు అనుగుణంగా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో 68 చెరువులుండగా, అందులో నంద్యాల జిల్లాకు చెందిన 35 చెరువుల్లో 7 చెరువులకు హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా నీరు అందకపోవడంతో తాను ప్రత్యక్షంగా పరిశీలన చేపట్టినట్టు వివరించారు. నీటి వనరుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. మండలాల వారీగా చెరువుల నింపుదల, వాటికి నీటి సరఫరా పరిస్థితులపై మైనర్





ఇరిగేషన్ అధికారులతో సమీక్షించి ప్రభుత్వానికి ప్రతిపాద నలు పంపిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. నీటి సరఫరా సక్రమంగా జరిగేందుకు ఉన్న అడ్డంకులు తొలగించి రైతులకు సాగునీరు నిరంతరాయంగా అందేలా చర్యలు వేగవంతం చేయాలని మైనర్ ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చెరువుల చుట్టుపక్కల పెరిగిన ముళ్ల కంచెలు, అడవి చెట్ల తొలగింపుకు ప్రత్యేక నిధులు కేటాయించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు ఆమె వెల్లడించారు. చెరువులను సుందరీకరించి, గ్రామాల పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. దాదాపు 120 గ్రామాలకు చెరువులు సమీపంలో ఉన్నప్పటికీ కొన్ని చోట్ల తాగునీరుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించిన కలెక్టర్, ఇందుకు అవసరమైన నిధుల అంచనాలను మైనర్ ఇరిగేషన్ శాఖ సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామాలకు తాగునీరు అందుబాటులోకి వచ్చేలా త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చెరువులన్నీ నింపుకోవడం ద్వారా వాటర్ టేబుల్ పెరగడంతో పాటు బోర్లు కూడా రీఛార్జ్ అవుతాయని కలెక్టర్ తెలిపారు.వెంకటాపురం నుండి మల్లెంపల్లెకు వెళ్లే మార్గంలో రహదారిపై నీరు ప్రవహిస్తున్న నేపథ్యంలో... ఆ దారిని ఉపయోగించే గ్రామాల ప్రజలు సుమారు 1500 మంది రైతులు రోజూ పొలాలకు తిరగాల్సి రావడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవు తున్నాయని...బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, తగిన ప్రతిపాదనలు పంపించి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి కోసం నీటి వనరుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. డోన్ ఆర్డిఓ నరసింహులు, తాసిల్దార్ లు, మైనర్ ఇరిగేషన్ అధికారులు కలెక్టర్ వెంట వున్నారు.

## మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ పుట్టినరోజు సందర్భంగా అమృత వర్షిణి బాల కళ్యాణ ఆశ్రమంలో అన్నదానం చేసిన మద్దికేర ప్రతాప్



**గుంతకల్లు నవంబర్ 29 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామరెడ్డి, పుట్టిన రోజు సందర్భంగా 14వ వార్డ్ వైఎస్ఆర్సిపి నాయకుడు మద్దికేర ప్రతాప్ ఆధ్వర్వలో పట్టణంలో అమృత వర్షిణి బాల కళ్యాణ ఆశ్రమం నందు ముందుగా కేక్ కట్ చేసి వెంకట రామిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథు లుగా సీనీయర్ నాయకులు మరియు వైయస్సార్ సీపి మేదావుల సంఘం పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి,మరియు ఉపాధ్యాక్షులు అనంతసేన రెడ్డి,ఐటీ వింగ్ నియోజక వర్గ అధ్యక్షులు సూర్య ప్రకాష్ రెడ్డి, ఎస్టి సెల్ నియోజక అధ్యక్షులు కొనకొండ్ల అంజి,పట్టణ వైస్ ప్రసిడెంట్ నవీన్ పాల్గొని మాట్లాడుతూ జనం కోసం ప్రతి నిమిషం ఆలోచించే ప్రజా నాయకుడు గుంతకల్లు నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికీ అప్పుడు తెలుసు కుంటూ ప్రజా సమస్యలు వైపు అడుగులు వేస్తున్న మన పెద్దాయన మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మరలా 2029 లో ఖచ్చితంగా మరోసారి ఎమ్మెల్యే గా గెలిపించుకుంటామని తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో బట్నాపాడు రామాంజినేయు లు, పెద్దన్న, జి ఆర్ శ్రీనివాసు లు,సుబ్బారావు,మద్దికేర రవి, వెంకటేష్ ,జట్కా దిలీప్ కూమార్, వలి,నవీన్, వైవిఆర్ మస్తాన్, యెట్టి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం ఉలువల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి




**గుడిబండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 29:** గుడిబండ :మండల పరిధిలోని జమ్మలబండ పంచాయతీలో "రైతన్న మీకోసం" పథకం కింద ఉలువల పంపిణీ కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల ప్రధాన కార్యదర్శి డి. శ్రీనాథ్ మూర్తి పాల్గొని రైతులకు ఉలువల విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రైతన్న మీకోసం పథకం ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు అందించడమే కాకుండా, వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఉలువల విత్తనాల పంపిణీ ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించగలుగుతారు. ప్రతి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో అభివృద్ధి సాధించాలి" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో పంచాయతీ మాజీ ఎంపీటీసీ వెంకటేష్, మాజీ నెంబర్ శివన్న, పలువురు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, వాటిని ఉపయోగించుకొని తమ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

## గ్రామ సచివాలయాల పనితీరును పరిశీలించిన ఎంపీడీవో డాక్టర్ కేశవరెడ్డి







**గుడిబండ, నవంబరు 29 (ప్రజా జ్యోతి)** గుడిబం డ మండల పరిధిలోని కుంబరనగేనహల్లి పంచాయతీతో పాటు పరిసర గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాలను ఎంపీడీవో డాక్టర్ కేశవరెడ్డి ఈరోజు సందర్శించారు. అనంతరం గుడిబండ గ్రామంలోని సచివాలయాలను పరిశీలించారు.సచివాలయాల్లో సిబ్బంది హాజరు, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యత, కంప్యూటర్ సదుపాయాలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించిన ఆయన, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.తదుపరి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లను పరిశీలించిన ఎంపీడీవో, చెత్త వేరు చేయడం, కంపోస్టు తయారీ, శుభ్రత పనుల అమలుపై అధికారులతో చర్చించారు. షెడ్లలో అవసరమైన మరమ్మతులు, భద్రతా గోడలు, నీటి, విద్యుత్ సదుపాయాలపై లోపాలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజల భాగస్వామ్యం కీలకమని ఎంపీడీవో పేర్కొన్నారు. ఇంటింటా తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. "స్వచ్ఛ భారత్ లక్ష్యాలను సాధించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

# దిత్వా తుఫాన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**తహసీల్దార్ సంజీవ రెడ్డి - ఎస్ఐ ధనుంజయుడు**



**దువ్వూరు,నవంబర్ 29 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు దిత్వా తుఫాను వల్ల అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎస్ఐ ధనుంజయుడు తెలియజేశారు.వాతావరణ శాఖ జారీ చేసిన దిత్వా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రాబోవు మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున, శనివారం సాయంత్రం దువ్వూరు మండల పరిధిలోని పెద్ద జొన్నవరం కుందూ నది,దువ్వూరు చెరువులను పరిశీలించారు.అలాగే మండలంలో అన్ని గ్రామాల ప్రజలకు పాతఇళ్ళు, మట్టి మిద్దెలు తడిసి కూలడానికి, పడిపోవడానికి అవకాశమున్నందున అందువల్ల ఏమైనా ప్రమాదం జరగడానికి అవకాశం ఉన్నందున అలాంటి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు దయచేసి అక్కడ నుండి ఖాళీ చేసి మీకు దగ్గరలోని సురక్షితమైన ప్రదేశంలో,ఇళ్లలో ఉండాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఎక్కడైనా వంకలు వాగులు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.వర్షం పడే సమయంలో ఎవరు అనవసర ప్రయాణాలు చేయవద్దు. ముఖ్యంగా చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి.ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు.రెవిన్యూ,పోలీసు వారి సహాయం కోసం ఈ నెంబర్లకి 7674950731,9121100622 ఫోన్ చేయాలని తహసీల్దార్ సంజీవ రెడ్డి,ఎస్ఐ ధనుంజయుడు తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో డబల్ క్రౌన్ విజేతగా నిలిచిన కర్నూలు జిల్లా జట్టు



**ఆళ్లగడ్డ నవంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మూడు రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలు శనివారం ముగిసాయి. అండర్ 17 బేస్ బాల్ లో కర్నూలు జిల్లా జట్టు బాలురు, బాలికల విభాగం ఇరువురు ప్రథమ స్థానంలో నిలిచి డబల్ క్రౌన్ సాధించినట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేంద్ర తెలిపారు. అలాగే బాలుర రెండవ స్థానంలో శ్రీకాకుళం, మూడో స్థానంలో విశాఖపట్నం బాలిక విభాగంలో రెండవ స్థానం కడప, మూడవ స్థానంలో విజయనగరం జట్టు నిలిచిందని నాగేంద్ర తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జనవరి నెలలో ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ పోటీలలో 13 జిల్లాల నుండి 480 మంది క్రీడాకారులు ,100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్ లు, మేనేజర్లు పాల్గొన్నట్లు తెలిపారు.

## భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్ళరాదు**

**ప్రజల సహాయార్థ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు**

**కలెక్టరేట్ కంట్రోలు రూం నెంబర్లు : 0861 - 2331261, 7995576699**

**జేసి మొగిలి వెంకటేశ్వర్లు**

**నెల్లూరు, నవంబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాన్ వాయుగుండంగా బలపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో.. జిల్లాలో ఈ నెల 30, డిసెంబర్ 1వ తేది వరకు రెండు రోజుల పాటు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని జేసి మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.లోతట్టు ప్రాంతాలు,తీరా ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే ముందస్తుగా ఏర్పాట్లు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్ళరాదని ఆయన సూచించారు.నీటిపారుదల, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, పీఆర్, వ్యవసాయ, పశుసంవర్ధక, పంచాయతీ రాజ్, మున్సిపల్, శాఖలతో పాటు అన్ని లైన్ డిపార్ట్మెంట్లు 24/7 అప్రమత్తంగా ఉంటూ..తగు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.


**కలెక్టరేట్‌లో కంట్రోలు రూం ఏర్పాటు : జేసి**

భారీ వర్షాల దృష్ట్యా ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోలు రూంను ఏర్పాటుచేసినట్లు జేసి మొగిలి వెంకటేశ్వర్లు తెలిపారు. వర్షాల వలన ఇబ్బందులు తలెత్తితే కంట్రోలు రూం నెంబర్లు : 0861- 2331261, 7995576699 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. కంట్రోలు రూంలో 24 గంటలు విధులు నిర్వహించేలా సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు.అలాగే అందరూ ఆర్డీవోలు తమ తమ కార్యాలయాల్లో కంట్రోలు రూములను ఏర్పాటు చేయాలని ఆదేశించామన్నారు.

**భారీ వర్షాల నేపథ్యంలో జేసి మొగిలి వెంకటేశ్వర్లు ప్రజలకు చేసిన సూచనలు**

భారీ వర్షాలు కురిసేటప్పుడు అత్యవసరమైతేనే ప్రజలు బయటికి రావాలి. నదులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్ని లోతట్టు ప్రాంతాల్లో ని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. భారీవర్షాలతో పొంగిపొర్లే వాగులు, కాలువలు, రోడ్లు ,కల్వర్టులు, మ్యాన్ హోల్స్ కు దూరంగా ఉండాలి. భారీవర్షం పడేప్పుడు బయట ఉన్నట్లయితే ఒరిగిన విద్యుత్ స్థంబాలు, తీగలు, చెట్లు, హోర్డింగ్స్ క్రింద ఉండరాదు. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్ల క్రింద, పోల్స్, టవర్స్ క్రింద ఉండరాదు.నదులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్ని లోతట్టు ప్రాంతాల్లో ని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. భారీ వర్షాల వల్ల చెరువులు, కాలువలకు గండ్లు పడే అవకాశం ఉండొచ్చు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన ఇసుక బ్యాగ్స్ ను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులకు ఆదేశం. పూరి గుడిసెలు, పాత మిద్దెలు, మట్టితో కట్టిన ఇళ్ళల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలి వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు..తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదు. విద్యుత్ లైన్ కు తగులుతున్న చెట్లను ముట్టుకోరాదు. విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయవలెను.పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదు. బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలి. కరెంటు కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదు. చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి. ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదు. గాలి,దుమారం,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు.ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెను. ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయవలెను.వర్షం పడుతున్నప్పుడు టీవీ,ఫ్రిడ్జ్ మరియు కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెను, లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది.కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు.ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి దృష్టికి తీసుకెళ్లాలి.

## టిడిపి ప్రమాద భీమా కింద కుటుంబానికి రూ.5 లక్షలు




**బపట్ల నవంబర్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రమాద భీమా చెక్కులు అందించిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా రూ.100తో టిడిపి సభ్యత్వం తీసుకుని ప్రమాద భీమా పథకానికి అర్హత సాధించిన బాపట్ల నియోజకవర్గం లోని కర్లపాలెం మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన కోమట్ల దుర్గా రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో, పార్టీ అమలు చేస్తున్న ప్రమాద భీమా పథకం కింద రూ.5 లక్షల భీమా పత్రం మరియు చెక్కును వారి కుటుంబ సభ్యులకు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిబద్ధతను చాటిన ఘన చరిత్ర తెలుగుదేశం పార్టీకే ఉన్నదని పేర్కొన్నారు. టిడిపి కార్యకర్తలే పార్టీకి బలం, పసుపుసేన అండతోనే పార్టీ ముందుకు సాగుతుందని, వారి కుటుంబాలు ఎటువంటి కష్టాల్లో పడినా పార్టీ దగ్గరగా ఉండి అండగా నిలబడటం తమ లక్ష్యం అన్నారు. పార్టీ సభ్యత్వం కోసం కేవలం రూ.100 చెల్లించి చేరిన ప్రతీ కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాద భీమా రక్షణ కల్పించడం టిడిపి సంస్కృతి, కార్యకర్తల పట్ల పార్టీ చూపుతున్న శ్రద్ధకు నిదర్శనమని చెప్పారు. కార్యకర్తలతో పాటు వారి కుటుంబాల సంక్షేమం చూసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీయే అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఎమ్మెల్యే ప్రశాంతమ్మ చోరవతో గిరిజనులకు నిత్యవసర సరుకులు పంపిణీ**


**- టిడిపి యువ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి**



**విడవలూరు నవంబర్29 ప్రజా జ్యోతి** ఇటీవల సంబంధించిన మొదా తుఫాను బాధితులు ఆదుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపుమేరకు ఏఆర్డి స్వచ్ఛంద సంస్థ మండలంలోని బాధితులైన గిరిజనులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని టిడిపి యువ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి తెలిపారు. ఊటుకూరు గ్రామంలో వరద బాధితులకు ఆయన నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వీరారెడ్డి పాలెం అలగానిపాడు చెంబునిపాలెం లో గల ఇటీవల కురిసిన వర్షాలకు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తుఫాను బాధ్యతలను ఆదుకోవాలని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపుమేరకు ఏఆర్డి స్వచ్ఛంద సంస్థ గిరిజనులకు నిత్యవసర సరుకులు ఇవ్వడానికి ముందుకు వచ్చింది అన్నారు. ఈ సమస్త ద్వారా 264 కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్ టి సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొమరగిరి దయాకర్, గిరిజన నాయకులు కొండా రఘు, చౌటూరు శ్రీను, పుల్లయ్య,వాసు, టీడీపీ నాయకులు తుళ్లూరు మాధవ్,ఏఆర్డి స్వచ్ఛంద సంస్థ సభ్యులు రమేష్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మృతి...

**నివాళులర్పించిన సెంట్రల్ ఎక్జిక్యూటివ్ మెంబర్ ఉమామహేశ్వర నాయుడు.**





**కళ్యాణదుర్గం బీ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివ శంకర్.** కుందుర్పి మండల కేంద్రంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు హరిజన వన్నూరప్ప ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి దహన సంస్కారల నిమిత్తం ఐదువేలు (5000) రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు మరియు ఈ కార్యక్రమంలో భాగంగా మండల కన్వీనర్ హనుమంతరాయుడు,ఎంపీపీ కమల నాగరాజు,గ్రామ సర్పంచ్ మారుతీశ్వర రామమూర్తి,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్తి,మాజీ మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, వైసీపీ సీనియర్ నాయకుడు ఎస్.కె సుదర్శన్ రెడ్డి, వార్డు మెంబర్ ఎస్,మంజునాథ, వైబి దుర్గమ్మ, శంకర, మాజీ జెడ్పిటిసి రాజగోపాల్, పైడి పాటి రాము, రవి,పెద్ద ఓబులేసు,ఎస్సీ సెల్ మండల కన్వీనర్ అనుమేష్, మాజీ జేఏసీ కన్వీనర్ ఈ రాము,వైసీపీ నాయకులు ఇర్షాద్, లచ్చన్న, సుబ్రి తదితరులు పాల్గొన్నారు.

## గురు స్వామి వందవాసి మహేష్ ఆధ్వర్యములో అయ్యప్ప స్వామికి విశేష పూజలు........



**చాగలమర్రి , నవంబర్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )**నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో వెలసిల్ల పదునెట్టాంబడి శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయములో శనివారం ఉదయం అయ్యప్ప స్వాముల సమక్షంలో గురు స్వామి వందవాసి మహేష్ ఆధ్వర్యములో అయ్యప్ప స్వామిని ఆలయం చుట్టూ ఆలయ ప్రదక్షిణలు చేశారు.ఆలయ పూజారి కారంపూడి పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యములో హరిహర సుతనే అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహించి విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు రాయుడు స్వామి , వందవాసి మహేష్ , వందవాసి నాగేశ్వర రావు , ఆలయ ప్రధాన కార్యదర్శి మద్దళపల్లె లక్ష్మీనారాయణ , అయ్యప్ప స్వాములు , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన స్ఫూర్తి సేవా సంస్థ



**డోన్ ప్రజాజ్యోతి న్యూస్** కర్నూలు పట్టణానికి చెందిన నిరుపేదరాలు చాకలి ఈరమ్మ తన ఏడేళ్ల కుమార్తె వైష్ణవి గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతూ వైద్యం చేయించుకోవడానికి ఇబ్బందిగా ఉందని మా పాప వైద్యానికి సాయం చేయండని డోన్ పట్టణానికి చెందిన స్వచ్ఛంద సంస్థ స్ఫూర్తి సేవా సమితి వారిని అభ్యర్థించగా వైష్ణవి పరిస్థితిని చూసి స్పందించిన స్ఫూర్తి సభ్యులు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా దాతలు తమకు తోచిన సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. దాతల ద్వారా వచ్చిన 25000 రూపాయల ఆర్థిక నగదుని, ఒక బియ్యం పాకెట్ ని శనివారం నాడు వైష్ణవి తల్లి ఈరమ్మకు అందించారు. వైష్ణవి వైద్యానికి సాయం అందించిన ప్రతి ఒక్క దాతకు చాకలి ఈరమ్మ కన్నీటి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సంస్థ అధ్యక్షుడు స్ఫూర్తి మధు, ఆలా.కృష్ణవేణి, కర్నూలు శివ చౌదరి, న్యాయవాది కాలిక్ అహమ్మద్, విశ్రాంత అటవీశాఖ అధికారి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనం విద్యార్థుల భవిష్యత్తును నిర్మించే పునాది...



**రుద్రవరం నవంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్** ఓపెన్ లైబ్రరీ కార్యక్రమం విజయవంతం రుద్రవరం ఆదర్శ పాఠశాల లో నిర్వహించిన (ఓపెన్ లైబ్రరీ) కార్యక్రమం విజయవంతం గా ముగిసినట్లు ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయిని హాబీబ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులు మరియు ఉపాధ్యాయులు లైబ్రరీలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకుంటూ జ్ఞానాన్ని విస్తరించుకున్నారు.విద్యార్థులు వివిధ అంశాలపై పుస్తకాలను చదివి, తమ అభిరుచులు, ఆలోచనలను పంచుకున్నారు. పుస్తకాల పట్ల ప్రేమ, చదవు అలవాటు మరియు జ్ఞాన వికాసం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ సందర్భంలో పాఠశాల పుస్తక పఠనం విద్యార్థుల భవిష్యత్తును నిర్మించే పునాది.పాఠశాలలో ఓపెన్ లైబ్రరీ ద్వారా ఐదు మంది టీచర్లు వైస్ ప్రిన్సిపాల్ రజినీ, రాజ్ కుమార్, కిరణ్ కుమార్, సుప్రియ, గౌతమినీ ముందుండి బాగా చక్కగా నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో చదవు అలవాటు పెంపొందుతుంది అని పేర్కొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులందరికీ, పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల అభినందనలు తెలిపారు. బ్రేడ్ సొసైటీ, సమగ్ర శిక్ష అందించిన పుస్తకాలు అన్నిటిని పిల్లలు బాగా చదివినారు.వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నేల స్వభావం పై విద్యార్థులకు అవగాహన.



**రుద్రవరం నవంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్** నేల స్వభావం పై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ లోఆత్మ టెక్నికల్ అధికారి చంద్రశేఖర్ నాయక్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో సాయిల్ హెల్త్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. భూసార పరీక్షలు నేల స్వభావము భూమిలో ఉన్న పోషకాల వాటి ఉపయోగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ టీచర్స్ లలిత వ్యవసాయ విస్తరణ అధికారులు ఆత్మ ఎటిఎం హరిబాబు పాల్గొన్నారు.

## విద్యార్థుల మానసిక ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయి ప్రిన్సిపల్ వివి అనీష్



**తాళ్లపూడి, నవంబర్ 29, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి లో మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఆర్ట్స్ అండ్ స్పోర్ట్స్ లో భాగంగా ఆటలు పోటీలు నిర్వహించారు. స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఆటల పోటీల తో పాటు ఎంతో ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ వి.వి. అనీష్ మాట్లాడుతూ ఆటలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు అంతే కాకుండా శారీరక మానసిక ఎదుగుదల మరియు విద్యాభివృద్ధిలో క్రీడలు ప్రముఖ పాత్ర వహిస్తాయని తెలిపారు. ఆట పాటలు నృత్యాలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు, షీల్డ్స్ అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లి దండ్రులు మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి కృతజ్ఞతలు.

ప్రతి రోడ్డు ప్రమాదంపై విశ్లేషణ చేసి, వాటి నివారణ చర్యకు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టవలసిన రహదారి భద్రత మండళ్లు గత ప్రభుత్వంలో నామ మాత్రంగా మిగిలాయి. అందువలనే ప్రమాదాలు పెరిగాయి.

రాష్ట్ర,జిల్లా స్థాయిలో రహదారి భద్రత మండళ్ల సమావేశాలు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని నేను చేసిన విజ్ఞప్తిని మన్నించి సమావేశాలు నిర్వహించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు.

చేజర్ల



**కోవూరు నవంబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) :** కోవూరు లోని తన కార్యాలయం ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రోజు,రోజుకు రోడ్డు ప్రమాదలు పెరిగిపోతున్నాయి. వేలాది మంది తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్డు ప్రమాదాలలో దేశంలోమన రాష్ట్రం 8 వ స్థానంలో ఉంటే,రాష్ట్రంలో నెల్లూరు జిల్లా ప్రథమ స్థానం లో ఉంది. ఇప్పుడు జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో 79% అతి వేగం కారణంగా జరుగుతున్నాయి. మద్యం తాగి,మొబైల్ ఫోన్లలో మాట్లాడుతూ వాహనాలు నడపడం వలన మిగిలిన ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారులపై 42%,రాష్ట్ర రహదారులు పై 21% మేర ప్రమాదాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో జరుగుతున్న ప్రమాదాలలో మూడో వంతు ద్విచక్ర వాహనాలు వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయి. అయితే ఈ ప్రమాదాలు నివారణ కొరకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉన్న రహదారి మండళ్లు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి,ప్రమాదాలకు కారణాలు ఏమిటో విశ్లేషించి, వాటి నివారణ కు చర్యలు తీసుకోవలసిన ఈ మండళ్లు గత ప్రభుత్వ హయాంలో ఒక్క సమావేశాన్ని కూడా నిర్వహించ లేదు. అందువలనే ప్రమాదాలు పెరిగాయి. రాష్ట్ర,జిల్లా స్థాయిలో రహదారి భద్రత మండళ్లు సమావేశాలు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాను.నేను చేసిన విజ్ఞప్తి ని మన్నించి సమావేశాలు నిర్వహించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు. దీనిపై ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జిల్లా రహదారుల భద్రత మండళ్లు సమావేశాలు నిర్వహించాలని ఆదేశించడమే కాకుండా రాష్ట్ర స్థాయి భద్రత మండలి సమావేశంలో ముఖ్యమంత్రి గారే స్వయంగా పాల్గొని అధికారులకు అనేక ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రం లో జరిగే ప్రతి రోడ్డు ప్రమాదంపై విశ్లేషణ చేసి, వాటి నివారణ చర్యకు తీసుకోవాలని,జాతీయ రహదారులపై గుర్తించిన 680 బ్లాక్ స్పాట్ లను సరిచేయాలని ఆదేశించారు. అదే విధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి తానే రోడ్డు ప్రమాదాల పై సమీక్ష చేస్తానని చెప్పడంతో పాటు,అధికారులకు అనేక కీలక ఆదేశాలు ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారించి,ప్రజల విలువైన ప్రాణాలు కాపాడాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు, వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.లి

# మాజీ ఎంపి తలారి రంగయ్య ఎమ్మెల్యే సురేంద్ర బాబుకి క్షమాపణలు చెప్పాలి.

..స్టేట్ డైరెక్టర్ నీలా స్వామి.

**కళ్యాణదుర్గం బీ నవంబర్ 29 ( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివ శంకర్.** కళ్యాణదుర్గం పట్టణ వాసి ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ డైరెక్టర్ నీలా స్వామి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి తలారి రంగయ్య పై,వైసీపీ పార్టీ నేతలపై మండిపడ్డారు.వివరాలు ఇలా స్టేట్ డైరెక్టర్ నీలా స్వామి మాట్లాడుతూ కళ్యాణదుర్గం శాసన సభ్యులు అయినటువంటి ఎమ్మెల్యే సురేంద్ర బాబు ను ఉద్దేశ పూర్వకంగా మాట్లాడటం సరైనది కాదని.పార్టీలు చూసి, కండువాలు చూసి సహాయం చేయాలనే నీచమైన మనస్తత్వం మా సురేంద్రబాబుది కాదని.శవ రాజకీయాలు చేయడం,కండువాలు చూచి సహకారం చేయడం,పార్టీలు చూసి సహాయం చేసే నీచమైన మనస్తత్వం మీది అంటూ రంగయ్య పై మండిపడ్డారు.పార్టీ ముఖ్యం కాదు,ప్రాణం ముఖ్యం అని మంచి మనసుతో ఆలోచించే వ్యక్తి మా ఎమ్మెల్యే ది,గుండిగానిపల్లి గ్రామపంచాయతీలో కోటేశ్వర అనే వైసీపీ కుటుంబంలో చిన్నారికి ఆరోగ్య సమస్య వస్తే 10 లక్షల రూపాయలను మంజూరు చేయించిన వ్యక్తి మా సురేంద్రబాబు గారు.మరి కోటేశ్వర అనే వ్యక్తి ఏ కండువ వేసుకున్నాడో ఒక్కసారి ఫోన్ చేసి విచారణ జరిపించుకో రంగయ్య.అదే విధంగా బాల వెంకటాపురం గ్రామంలో వైసీపీలో వాలంటరీగా పని చేసిన జిలాన్ భాషకు 10 లక్షల రూపాయలను మంజూరు చేయించినప్పుడు ఆయన ఏ కండువా వేసుకున్నాడో కనుక్కో రంగయ్య,సెట్టూరు మండలం కనుకూరు గ్రామంలో చౌడప్ప అనే వైసిపి వ్యక్తికి అక్షరాల 1,80,000 రూపాయలు మంజూరు చేయించినప్పుడు ఆయన టిడిపి కండువా వేసుకోలేదు. బోయపల్లి అనే గ్రామంలో సర్పంచ్ చనిపోతే బారకో తన సొంత డబ్బు లక్ష రూపాయలను ఆర్థిక సహాయం చేసిన వ్యక్తి మా సురేంద్రబాబు.కండువా చూసి సహకారాలు చేయలేదు రంగయ్య సార్ మా ఎమ్మెల్యే మానవత్వాన్ని చాటుకున్నారు. సెట్టూరు మండలంలో వైసీపీ పార్టీకి చెందినటువంటి జడ్పిటిసి సభ్యుడు రాధాస్వామి ప్రమాదానికి గురి అయితే తన సొంత డబ్బు లక్ష రూపాయలను ఆర్థిక సహాయం చేసిన వ్యక్తి మా సురేంద్రబాబు.కండువా చూసి సహకారం చేయలేదు,సమస్య బాధ చూసి సహకారం చేశాడు. ఇలా చెప్పుకుంటూ పోతే ఇరవై వేలు,ముప్పై వేల,యాభై వేలు, లక్ష, మరియు రెండు లక్షలు రూపాయలు ను కొన్ని వందల మంది వైసీపీ సభ్యులకు కూడా మంజూరు చేయించిన వ్యక్తి మా ఎమ్మెల్యే సురేంద్రబాబు ఇటువంటి వ్యక్తిని పట్టుకొని నీకు ఇష్టం వచ్చినట్టు మాట్లాడతావా అంటూ ముఖ్యంగా వైసీపీ వాళ్ళు కూడా సీఎం సహాయనిధి తీసుకున్నారు అని నిజమైతే తలారి రంగయ్య ముక్కు నేలకు రాసి మా ఎమ్మెల్యే సురేంద్ర బాబు కి క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా స్టేట్ డైరెక్టర్ నీలా స్వామి తీవ్రంగా ఖండించారు.




# ఎస్ కే పి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**గుంతకల్లు (ప్రజా జ్యోతి) నవంబర్ 29:** గుంతకల్లు శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ (ఎస్కేపి) డిగ్రీ (ఆటోనమస్), లో ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ వేడుకలను ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి అధ్యాపకులు, విద్యార్థులు, అతిథులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుంటుపల్లి మండల టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి, కర్నూలు స్పెషల్ డెప్యూటీ కలెక్టర్, ఎల్ ఏ, హెచ్ ఎన్ ఎస్ ఎస్ కే. అనురాధ, గుంతకల్లు మున్సిపాలిటీ అడ్వకేట్, స్టాండింగ్ కౌన్సిల్, అకడమిక్ కౌన్సిల్ మెంబర్, ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గుంతకల్లు బిఎస్ కృష్ణారెడ్డి,టిడిపి స్టేట్ సెక్రటరీ రామ్మోహన్,రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ పురుషోత్తం, డా. ఎస్ మాధవరావు, ఉపాధ్యాయు లు హాజరై కార్యక్రమాన్ని మరింత వన్నె తెచ్చారు.ఈ కార్యక్రమా నికి ప్రధానాధ్యక్షత కాలేజీ ప్రిన్సిపాల్ డా. ఎ. లక్ష్మయ్య వహించారు. విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ 1968లో స్థాపించబడిన ఈ కళాశాల దినదినాభివృద్ధి చెందుతూ అంచలంచలుగా ఎదుగుతూ, అనేకమందిని విద్యావంతులుగా తీర్చిదిద్దిందని,ఈ కళాశాలలో చదివిన ఎంతో మంది వివిధ హోదాలలో ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ, వ్యాపార రంగాలలోనూ ఉన్నారని పేర్కొన్నారు. కళా శాలలో సుమారు 40 వేల పుస్తకాలు కలిగినటువంటి అతిపెద్ద గ్రంథాలయం ఉందని, అలాగే అతిపెద్ద క్రీడ మైదానం ఉందని, శరీర దారుఢ్యం కోసం విద్యార్థిని విద్యార్థుల కొరకు ఆధునిక హంగులతో కూడిన జిమ్ సౌకర్యం ఉందని, అలాగే విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ఎన్సిసి , రెడ్ రిబ్బన్ క్లబ్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ లాంటి వివిధ అనుబంధ సంస్థలు ఉన్నాయని,ఇవి విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నా యని పేర్కొన్నారు.అలాగే గుంతకల్లు పట్టణ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వ ర్యంలో విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకం నిర్విరామంగా కొనసాగుతుం దని కొనియాడారు.అలాగే ముఖ్య అతిథి పట్టణ టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి మాట్లాడుతూ ఎస్కేపి కళాశాల ఒక బ్రాండ్ అని ఇందులో చదివిన విద్యార్థులు అనేక రంగాలలో ముందున్నా రని కొనియాడారు.అలాగే వారి ప్రభుత్వ హయాంలో విద్యార్థు ల కోసం ప్రతి సంవత్సరము వివిధ కంపెనీలతో విద్యార్థు లకు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.అలాగే కళాశాలలో ఇంటర్నల్ రోడ్స్ వేయటానికి హామీ ఇచ్చారు. అలాగే కళాశాల కాంపౌండ్ గోడ నిర్మాణం కొరకై నిధులు సుమారు 28 లక్షల నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. ఎస్కేపి ప్రభుత్వ కళాశాల అభివృద్ధిలో తమ వంతు ప్రయత్నం ఎల్లవేళలా ఉంటుందని విద్యార్థిని విద్యా ర్థులకు తమ వంతు ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (హెచ్ ఎన్ ఎస్ ఎస్ కర్నూల్) అనురాధ మాట్లాడుతూ తను ఎస్కేపి కళాశాలలోనే చదువు కున్నానని, కళాశాల తనకు ఎంతో ఇచ్చిందని,ఈ కళాశా లలో చదువుకొని ఈ స్థాయికి వచ్చానని విద్యార్థులకు ఇప్పుడు విషయాలని తెలియ జేస్తూ ఎంతో భావోద్వేగా ప్రసంగంతో విద్యార్థినీ విద్యార్థు లను ఆకట్టుకున్నారు.విద్యా ర్థులు శ్రద్ధగా చదువుకొని మంచి భవిష్యత్తును నిర్మించు కోవాలని ఈ సందర్భంగా కోరారు.అనంతరం తక్కిన అతిథులు తమ ప్రసంగాల్లో విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందిస్తూ, ఉన్నత విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల అంది స్తున్న సదుపాయాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. విశేషంగా,గ్రామీణ విద్యార్థుల అభివృద్ధికి ఇలాంటి కళాశాల లు చేస్తున్న కృషిని ప్రశంసించారు. అనంతరం విద్యార్థులు అందించిన సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాటలు, నృత్యాలు, ప్రేక్షకుల ను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ.రవిశంకర్ శర్మ,ఐక్యు ఏ సి కోఆర్డినేటర్ బి. జమీల బిబి మేడం,డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ వాణిశ్రీ, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ . నారాయణ,ఎన్సిసి ఆఫీసర్ బాలకృష్ణ,అధ్యాపకులు ఎన్ఏ అల్తాఫ్,దేవి చైతన్య, మీడియా కోఆర్డినేటర్ అయిన కే రాజశేఖర్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్,పాల్గొనడం జరిగింది.



## పీఎంఏవైకి 488 దరఖాస్తులు.....

చాగలమర్రిలో సర్వేను పరిశీలిస్తున్న ఏఈ.......

**చాగలమర్రి , నవంబర్ 29 ( ప్రజా జ్యోతి న్యూస్ )** చాగలమర్రి మండల వ్యాప్తంగా పీఎంఏవై కింద గృహ నిర్మాణాల కొరకు 488 దరఖాస్తులు వచ్చాయని హౌసింగ్ ఏఈ నవీన్ తెలియజేశారు. శనివారం చాగలమర్రి పట్టణంలోని సర్వేని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి పీఎంఏవై కింద గృహ నిర్మాణాలకై గ్రామాల్లో ఇళ్ల స్థలాలు ఉండి నిర్మాణాలకై దరఖాస్తుల స్వీకరణ ఈనెల 30వ తేదీతో ముగుస్తుందని తెలిపారు. నేడు ఉదయం కూడా అన్ని సచివాలయాల్లో లేదా హౌసింగ్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఏఈ వివరించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ సహాయకులు, వర్క్ ఇన్స్పెక్టర్ ఓబులేసు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్న పామిడి వైసిపి కార్యకర్తలు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి: వైఎస్సార్సీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కత్రిమల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి జన్మదిన వేడుకలు పామిడిలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## నడవలేని మహిళలకు వీల్ చైర్ అందజేత

**తాళ్లపూడి ,నవంబర్ 29,ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు గ్రామానికి చెందిన రుద్ర వేణి అనే మహిళ నడవలేని పరిస్థితిలో ఉండగా చిడిపి దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ కొవ్వూరు దాతల ఆర్థిక సహాయంతో శనివారం ఆ మహిళకు వీల్ చైర్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ ప్రత్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఆపన్నులకు అవసరమైన సహాయ సహకారములు అందించడానికి దేవోక్తి ఛారిటబుల్ సంస్థ ఎప్పుడూ సిద్ధంగా గత కొన్నేళ్లుగా నిరుపేదలకు అన్నదానాలు నిర్వహిస్తూ దాదాపు 250 మందికి ఆర్టిఫిషియల్ లింబ్స్ ఉచితంగా అందించడం జరిగిందన్నారు. కృత్రిమ అవయవాలు కావలసినవారికి ఉచితంగా అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జోడాల వెంకట్, వి టి. విల్సన్ రాజు, వై కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకల కార్యక్రమం..



**గూడూరు నవంబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి ):** గూడూరు పట్టణం పరిధిలోని ఓం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం నందు గూడూరు పట్టణానికి చెందిన తండ్రి సాయి కృష్ణ, తల్లి సాయి తేజస్విని, దంపతుల కుమారుడు పోలూరు.సాయి అద్విక్ సుహాస్ మొదటి పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు నానమ్మ రమాదేవి మరియు కుటుంబ సభ్యుల సమక్షంలో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కేక్ ను కట్ చేసి పలువురికి పంచిపెట్టారు అనంతరం వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయి కృష్ణ మాట్లాడుతూ సేవ చేయడమే లక్ష్యంగా తమ వంతు ఇ చిన్న సహాయంగా మానవత్వంతో ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని. కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. దేవుడు సహకరిస్తే ఇలాంటి సేవా కార్యక్రమాలు ముందు ముందు ఎన్నో కార్యక్రమాలు చేస్తామని. ఇలాంటి సేవ, సహాయక కార్యక్రమాలు చేయడానికి దయచేసి ప్రతి ఒక్కరూ కూడా ముందుకు వచ్చి నిరుపేదలకు సేవలు అందించాలని సాయి కృష్ణ కోరారు.కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ:-ఈ రోజు ఈ అన్నదాన కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన సాయి కృష్ణ, సాయి తేజస్విని, దంపతుల మరియు నానమ్మ రమాదేవి వారి సంపూర్ణ సహాయ సహకారంతోఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. అలాగే ప్రతి ఒక్కరు పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు పోకుండా వృద్ధులకు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమం ఒక్కరోజైనా వారికి సంపూర్ణ ఆహారాన్ని అందించడం వారికీ సంతోషాన్ని కలిగిస్తుందని. ప్రతి ఒక్కరూ ఇలాగే ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు ఉపాధ్యక్షులు అత్తి మంజూరి గోపాల్ సలహా దారి, చవల సురేంద్రబాబు, కన్వీనర్ రమేష, సభ్యులు బాలచంద్రమౌళి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్

**బుజబుజనెల్లూరు నందు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గృహాల నిర్మాణ మంజూరు పత్రాల పంపిణీ**

**కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.**



**నెల్లూరు నవంబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి ):** కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటికే నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో 819 మందికి పక్కా గృహాల మంజూరు చేయడం జరిగింది. గృహ నిర్మాణలకు అర్హత కలిగిన ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొన్ని, దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరుకుంటున్నాను. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్ళల భావించి పనిచేస్తున్నాము. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి సహాయ సహకారాలతో ఎన్నడూ లేని విధంగా రూరల్ శాసనసభ్యులు శ్రీధర్ రెడ్డి గారి సారథ్యంలో అభివృద్ధి జరుగుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు, యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ గారు నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు నెల్లూరు రూరల్ ప్రజల పక్షాన నా ప్రత్యేక ధన్యవాదాలు. పై కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, క్లస్టర్ ఇంచార్జు మన్నెం పెంచల్ నాయుడు, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, కో క్లస్టర్ ఇంచార్జ నరేష్, స్థానిక కార్పొరేటర్ బద్దెపూడి నరసింహాగిరి, 25 డివిజన్ టిడిపి అధ్యక్షుడు శేషు యాదవ్, టిడిపి నాయకులు మాతంగి కృష్ణ, కరిముల్లా, పులి నాగేశ్వరరావు, దూడల ప్రసాదరావు, దొడ్డక రమేష్, గుంటగాని అశోక్, బాలకృష్ణ యాదవ్, మాతంగి నరసింహులు, మాభాష, కృష్ణయ్య, సుబ్బన్న, నరసింహులు, వద్దినేని సురేష్, సత్తార్, చలమయ్య, జయరామరాజు, సైదులు, సాయి, సందాని భాష, సిద్దయ్య, రాజా, ఇంద్రసేనమ్మ, పర్వీన్, సునైనా, జనసేన నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపాలెం గ్రామంలో 'రైతన్న మీకోసం'





కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

**కలిగిరి నవంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి వెంకట్)** కలిగిరి మండలం నాగిరెడ్డిపాలెం గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలును గమనించేందుకు భాగంగా, ప్రతి రైతు కుటుంబంతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు గురించి తెలుసుకున్నారు.ప్రత్యేకంగా, అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడతగా 7 వేల రూపాయల ఆర్థిక సహాయం రైతుల ఖాతాలలో జమయ్యిందా? లేదా? అన్న విషయంపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి రైతులను ప్రశ్నిస్తూ వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా గ్రామంలోని అందరూ రైతన్నలు ఏకగ్రీవంగా స్పందిస్తూ ం తమకు అన్నదాత సుఖీభవ మొత్తం సమయానికి అందిందని, అందిన నిధులు వ్యవసాయ పనుల్లో కొంతమేర ఆర్థిక భరోసాగా నిలిచాయని తెలిపారు. పంట సాగు కోసం అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ ఖర్చులకు ఈ సాయం ఎంతో ఉపయోగపడినదని వారు హర్షం వ్యక్తం చేశారు.రైతుల సమస్యలను శ్రద్ధగా విని, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకునేందుకు అధికారులకు సూచిస్తామని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు హామీ ఇచ్చారు. రైతుకు అండగా నిలబడటం తనకు ఎల్లప్పుడూ ప్రాధాన్యతేనని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ పోలీసులు కాల్పులు




**నెల్లూరు నవంబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):**హత్య కేసులో దర్యాప్తులో ఉన్న సమయం లో దుండగులను పట్టుకునే ప్రయత్నం చేసిన పోలీసులు పై కత్తి తో దాడి. దుండగుడు జేమ్స్ కత్తితో దాడి చేయడం తో గాయపడ్డ ఆదినారాయణ అనే హెడ్ కానిస్టేబుల్. ఆత్మరక్షణ లో బాగంగా దుండగుడు జేమ్స్ పై కాల్పులు జరిపిన రూరల్ వేణు. నెల్లూరు జిల్లా లో అత్యంత ప్రమాద కరంగా తయారైన నేరగాళ్లు. గంజాయి మత్తు లో సామాన్యుడా, పోలీసులా అనే తేడా లేదు పొడవడమే..గుద్దడమే. మత్తులో పెన్నా బ్యారేజి సమీపంలో 400 కోసం రెండు హత్యలు చేసారంటే వారి మానసిక పరిస్థితి ఎలా ఉంది అర్థం అవుతుంది. ఇప్పటికే పోలీసులు నేరగాళ్లు పై కఠిన వైఖరి తో వున్నా ఇంకా పూర్తి స్థాయిలో కట్టడి కాలేదు అనేదానికి సీపీఐ (ఎం)యువకుడు పెంచలయ్య హత్య ఉదాహరణ. హై ప్రొఫైల్ లో పేరున్న నేరగాళ్ల పైన మాత్రమే ఇప్పటి వరకు దృష్టి సారించిన పోలీసులు,కానీ ఎక్కడా ఎక్కువగా ఫోకస్ కాకుండా అత్యంత ప్రమాదకర నేరగాళ్లు ఇంకా బయటే సెటిల్ మెంట్ లు హత్యలు చేస్తూనే వున్నారు,ఇలాంటి వారిపై పోలీసులు దృష్టి సారించాల.నెల్లూరు హౌసింగ్ బోర్డులో నిన్న జరిగిన ఓ హత్య దర్యాప్తు లో భాగం నెల్లూరు రూరల్ పోలీసులు పలు బృందాలుగా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు,ఈ క్రమం లో సాంకేతికత ఆధారంగా హత్యకేసు నిందితులు కోవూరు షుగర్ ఫ్యాక్టరీ లో వున్నట్టు గుర్తించిన పోలీసులు రూరల్ సీఐ వేణు ఆధ్వర్యం లో తెల్లవారు జామున షుగర్ ఫ్యాక్టరీ లో వెతకడం మొదలుపెట్టగా హఠాత్తుగా ఓ వ్యక్తి కత్తితో కానిస్టేబుల్ ఆదినారాయ భుజం పై పొడిచి మరో సారి దాడి చేయబోగా కానిస్టేబుల్ చేయి అడ్డు పెట్టడం తో చేతిపై కూడా కత్తి గాయాలు అయ్యాయి ఈ పరిణామం తో గట్టిగా అరిచిన ఆదినారాయణ అరుపులు విన్న వేణు అటు పరిగెత్తి ఆత్మరక్షణ లో బాగంగా తుపాకీతో ఓ రౌండ్ గాల్లోకి మరో రౌండ్ నిందితుడు కాలుపై కాల్చి నిందితుడిని అదుపులోకి తీసుకుని గాయాలు పాలైన కానిస్టేబుల్ ఆదినారాయణ ను నిందితుడు జేమ్స్ ను ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి వైద్యం అందిస్తున్నట్లు ప్రస్తుతం ఇద్దరి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస రావు తెలిపారు,హత్య కేసులో సుమారు 10 మందికి పైగా వున్నట్టు అందరిని అదుపులోకి తీసుకొనేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని త్వరలోనే నిందితులను అరెస్ట్ చేస్తామని డీఎస్పీ తెలిపారు.

# వనమహొత్సవంతో 1.25 లక్షల మొక్కలు



**నవంబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):**కూటమి పాలనలో మళ్లీ మొదలైన రైతులకు సూక్ష్మపోషకాల పంపిణీ సర్వేపల్లి రిజర్వాయర్ లో రూ.4.50 కోట్ల విలువైన మత్స్యసంపదను వృద్ధి చేసేందుకు 11 లక్షల చేపపిల్లలు నేనేమో నియోజకవర్గ అభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేస్తుంటే..కొందరేమో తిన్నది అరగక బూతులతో కాలక్షేపం చేస్తున్నారు మాకూ..వాళ్లకూ తేడా అదే వెంకటాచలం మండలంలోని సర్వేపల్లి రిజర్వాయర్ లో చేపపిల్లలు వదలడంతో పాటు జోసఫ్ పేట వద్ద మొక్కలు నాటిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వనమహొత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాం. ఒక్క వెంకటాచలం మండలంలోనే 27 వేలు, సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 1.25 లక్షల మొక్కలు నాటబోతున్నాం. మొక్కలను పశువులు తినకుండా కాపాడు కునేందుకు సీఎస్ఆర్ నిధులతో ట్రీగార్డులు ఏర్పాటు చేసే ప్రయత్నంలో ఉన్నాం.రైతులకు సూక్ష్మపోషకాల పంపిణీ తిరిగి ప్రారంభమైంది. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో, నేను వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రైతులకు జింక్, జిప్సం, బోరాన్ ఉచితంగా ఇచ్చేవాళ్లం. వైసీపీ ఐదేళ్లు ఆ కార్యక్రమాన్ని పక్కన పెట్టేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి ఆ కార్యక్రమం ప్రారంభించాం. అన్నదాతలకు పిల్లిపెసర, జీలుగలు, జనము విత్తనాలను కూడా 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నాం. సర్వేపల్లి రిజర్వాయరులో మొదటి విడతగా 4.29 లక్షల చేప పిల్లలు వదిలాం.రెండో విడతలో మరో 6 లక్షలకు పైగా పిల్లలను వదలబోతున్నాం.రిజర్వాయర్ లో చేపల వేటతో 300 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఒక్కో కుటుంబం ఏడాదికి రూ.1.52 లక్షలు చేపల వేటతో సంపాదించుకునేలా అవకాశం కల్పిస్తున్నాం. సుమారు రూ.4.50 కోట్ల విలువైన మత్స్య సంపద వారి చేతికొస్తుంది.కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ శాఖలన్నీ గాడిలో పడుతున్నాయి. వైసీపీ పాలనలో ఏ శాఖ పనిచేస్తుందో, ఏ శాఖ మూతపడిందో తెలియని పరిస్థితి. ప్రజలకు మంచి చేయడం కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్నాం. ప్రభుత్వ నిధులతో పాటు సీఎస్ఆర్ ఫండ్ సాధించుకునేందుకు కష్టపడుతున్నాం. కొందరేమో తిన్నది అరగక అసభ్య పదజాలంతో పనికిమాలిన మాటలతో గడుపుతున్నారు. మాకు, వాళ్లకు మధ్య ఉన్న తేడా ఇదే.

# రైతులకు భరోసా మంత్రి నాదెండ్ల మనోహర్



**బాపట్ల నవంబర్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**రైతులు పండించిన ప్రతి వరి గింజ, ప్రతి బస్తాను ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లె మండలం నడింపల్లి గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం పరిశీలించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలు, ప్రోత్సాహంతో కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే 11 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, రూ.2300 కోట్లు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు చెల్లింపులు 24 గంటల్లోపే పూర్తిచేస్తున్నామని వెల్లడించారు. రైతుల పడ్డ కష్టానికి తగిన గుర్తింపు, భరోసా ప్రభుత్వం ఇస్తోందని ఆయన తెలిపారు. వాతావరణ మార్పులతో రైతుల్లో వచ్చిన ఆందోళనను గుర్తించి, మూడు నెలలు పట్టే ప్రక్రియను ముందుగానే ప్రారంభించామని చెప్పారు. దళారులు మోసపూరిత ప్రచారం చేస్తుండటంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరగా 75 కిలోలు బస్తాకు రూ.1792 అందిస్తున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లాలో ఈ సీజన్‌లో రెండు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసిన మూడులక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా సంక్రాంతి లేదా మార్చి వరకు సేకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతులను వర్షాల ప్రభావం నుండి రక్షించేందుకు టార్పాలిన్ పట్టాలను రైతు సేవ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. కొంతమంది రాజకీయ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నా, రైతులు వాటిని నమ్మవద్దని, వాస్తవ సమాచారాన్ని మాత్రమే ఆధారంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ రామలక్ష్మి, డీఎస్‌వో బాషా, డీఎంవీ శ్రీలక్ష్మి, వ్యవసాయ శాఖ ఇన్‌చార్జ్ అధికారిణి అన్నపూర్ణ, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా కొంతమంది రైతులకు టార్పాలిన్ పట్టాలు పంపిణీ చేశారు.

## కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం



**గుంతకల్లు (ప్రజాజ్యోతి) నవంబర్ 29:** విద్యుత్ స్తంభం కూలితే ప్రాణాలు గాలిలో కలిసిపోతాయ ని కాలనీ వాసులు భయాందోళన చెందుతున్నారు. గుంటకల్లు పట్టణంలోని ఆలూరు రోడ్డు సమాధుల దగ్గర విద్యుత్ కంభం విరిగిపోయి కూలడానికి సిద్ధంగా ఉందని వెంటనే మరమ్మతులు చేయాలని విద్యుత్ అధికారులు కొరుతున్నారు. ప్రమాదం జరగక ముందే అధికారులు మరమ్మత్తులు చేయాలని కాలనీ వారు కోరుతున్నారు.

## మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య..

షేక్ దస్తగిరి మృతదేహం......



**చాగలమర్రి,నవంబర్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల కేంద్రమైన చాగలమర్రిలోని పెద్ద మకాణం వీధికి చెందిన షేక్ దస్తగిరి(26) అను యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్ఐ సురేష్ శనివారం తెలిపారు. మృతుడు దస్తగిరి చాగలమర్రిలోని ఓ చికెన్ సెంటర్లో పనిచేస్తూ జీవనం చేస్తుండేవాడని, గత రెండు సంవత్సరాల క్రితం వివాహం కూడా అయినట్లు వీరికి ఒక కుమార్తె ఉన్నట్లు కుటుంబీకులు తెలిపారు. గత కొద్దికాలం నుంచి తరచూ భార్యతో గొడవ పడేవాడని మద్యానికి బానిసై తను ఉన్న మిద్దె పైన రేకుల షెడ్డులో శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. తెల్లవారుజామున 5 గంటలకే లేచి చికెన్ దుకాణానికి వెళ్లేవాడని, శనివారం చికెన్ సెంటర్ నిర్వాహకులు ఇంటి వద్ద విచారించి రేకుల షెడ్డులో చూడగా ఉరివేసుకొని ఉండగా కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విచారిస్తున్నామని ఎస్సై సురేష్ తెలిపారు.

## మరో అదనపు బస్సు సర్వీసును ఏర్పాటు చేయలని వినతి....



**ఉదయగిరి నవంబర్ 29(ప్రజాశక్తి న్యూస్ వెంకట్)** ఉదయగిరి మరియు ఉదయగిరి పరిసర ప్రాంతాల నుండి ప్రతిరోజు నెల్లూరు జిల్లా కేంద్రానికి పనుల నిమిత్తం మరియు వ్యాపార నిమిత్తము కొన్ని వందల మంది నెల్లూరు జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగిస్తూ ఉంటారు. సాయంత్రము నెల్లూరు నుండి ఉదయగిరి కి రావాలంటే ఏడున్నర గంటలకు చివరి బస్సు ఉంది తర్వాత రావాలంటే చాలా కష్టనష్టాలకు ఓర్చుకుని రావలసిన పరిస్థితి ఉంది అందుకని నెల్లూరు నుండి ఉదయగిరి కి రావడానికి చివరి బస్సు గా ఎనిమిది గంటల 30 నిమిషములకు బస్సును ఏర్పాటు చేయాల్సిందిగా రీజనల్ మేనేజర్ ఆర్టీసీ గారిని కోరడం జరిగింది అలాగే ఉదయగిరి నుండి చెన్నైకు హాస్పిటల్స్ కు మరియు వ్యాపార నిమిత్తము చాలామంది రాకపోకలు సాగిస్తూ ఉంటారు ముసలివారు వృద్ధులు పిల్లలు ఆడవారు జర్నీ చేయాలంటే ప్రయాణం చేయాలంటే ప్రస్తుతం ఉన్న బస్సులలో చాలా ఇబ్బందికరంగా ఉంది అందుకని ఉదయగిరి నుండి చెన్నైకు సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేయవలసిందిగా అదేవిధంగా ఉదయగిరి నుండి విశాఖపట్నం కు స్లీపర్ బస్సును ఏర్పాటు చేయాల్సిందిగా ఉదయగిరి జన విజ్ఞాన వేదిక నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్ మరియు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు బెజవాడ బాల గురువయ్య ఉదయగిరి వైయస్సార్సీపి ఎస్సీ సెల్ నాయకులు గురవయ్య కే పెంచలయ్య జి రాజా మరియు సురేష్ కుమార్లు ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ గారికి వినతి పత్రాన్ని అందించడం జరిగింది ఆర్ ఎం గారు సానుకూలంగా స్పందించి త్వరలోనే ఆ విధంగా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## శెట్టూరు మండల స్థాయిలో ఉపాధ్యాయుల క్రికెట్,త్రోబాల్ పోటీలు.



**కళ్యాణదుర్గం బీ నవంబర్ 29 ( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివ శంకర్.** పాఠశాల విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష అభియాన్ వారి ఆదేశాల మేరకు ఈరోజు శెట్టురు మండలం యాటకల్లు ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఇన్చార్జ్ ప్రధానో పాధ్యాయు లు ఓబులేష్ అధ్యక్షతన ముఖ్యఅతిథి మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో ఈరోజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు క్రికెట్, మరియు మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ క్రీడా పోటీలు మండల స్థాయి ఎంపికలు నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను డివిజనల్ స్థాయికి ఎంపిక చేయడం జరిగింది.ఈ క్రీడా పోటీలకు శెట్టూరు మండలంలోని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.ఎంపిక కాబడిన క్రీడాకారులకు గౌరవ ఎంఈఓ శ్రీధర్ గారు,సీనియర్ శెట్టూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ ఖాన్ తగు సూచనలు సలహాలు అందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంఘసంస్కర్త సంఘు సేవకుడు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బద్దె నాయక్ మండల ఫిజికల్ కోఆర్డినేటర్ శివకేశవులు ఫిజికల్ డైరెక్టర్ పనిరాజు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పౌర హక్కుల పట్ల తహసిల్దార్ బాలకిషన్ ఆధ్వర్యంలో గ్రామసభ.




**కంబదూరు నవంబర్: 29 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలంలోని పాళ్లూరు గ్రామం నందు శనివారం పౌర హక్కుల పట్ల తహసిల్దార్ బాలకిషన్ ఆధ్వర్యం లో గ్రామ సభ నిర్వహించి అవగాహన కల్పించారు ...పౌర హక్కులు , విధులు ,బాధ్యతలు ,వంటి అంశాల పట్ల క్షుణ్ణంగా వివరించారు.నేటి సమాజంలో ప్రతి మానవుడు హక్కుల పట్ల అవగాహన కల్గి ,చైతన్యవంతులై అన్ని విదాలుగా అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు .పౌర హక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు సూచించారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాస



**నవంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు పురపాలక సంఘం సమావేశం నుండి బాయ్ కాట్ చేస్తూ మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి బయటకు వెళ్లిపోయారు. శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. అనంతరం వైసిపి కౌన్సిలర్లు చైర్పర్సన్ కు తెలియకుండా చైర్పర్సన్ సీసీని ఎందుకు మార్చారని మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించారు. అందుకు మున్సిపల్ కమిషనర్ చైర్పర్సన్ కు జరిగిన విషయాన్ని వివరించేందుకు ప్రయత్నం చేయగా వైసిపి కౌన్సిలర్లకు మున్సిపల్ కమిషనర్ మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. తనకు తెలియకుండా మున్సిపల్ అజెండాలో పొందుపరచిన అంశాలు తన అనుమతి లేకపోయినా పొందుపరిచిన అజెండాను సమావేశంలో తీసుకురావడంపై సభ దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశారు. అజెండాలో తన అనుమతి లేకుండా పొందుపరచిన అంశాల గురించి సంబంధిత అధికారులు సమాధానం చెప్పే పరిస్థితి లేదని అలాంటి సమావేశంలో తాము పాల్గొనాల్సిన అవసరం లేదనని బయటకు వెళ్లి పోయారు. బయటకు వెళు తున్న కమిషనర్ను వైసిపి కౌన్సిలర్లు బయటకు వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. మున్సిపల్ కమిషనర్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కూడా సమావేశం నుండి బయటకు వెళుతుండగా వైసిపి కౌన్సిలర్లు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో అక్కడే బందోబస్తుగా ఉన్న పోలీసులు వైసిపి కౌన్సిలర్లను పక్కకు నెట్టే ప్రయత్నం చేయడంతో పోలీసులకు వైసీపీ కౌన్సిలర్లకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీముని పల్లి లక్ష్మీదేవి అధ్యక్షతన మున్సిపల్ సమావేశాన్ని కొనసాగిస్తున్నట్లు వైసిపి కౌన్సిలర్లు మరియు పాలకమండలి సభ్యులు అజెండాలోని పొందుపరచిన అంశాలను మూడింటిని తప్ప మిగతా అన్ని అంశాలను ఆమోదం తెలుపుతున్నట్లు చైర్పర్సన్ మీడియాకు తెలిపారు. తన అనుమతి లేని అజెండా రావడంతోనే సమావేశాన్ని బాయ్ కాట్ చేశా అని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. సమావేశం అనంతరం మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ తన అనుమతి లేని అజెండా రావడంతోనే సమావేశాన్ని బాయ్ కాట్ చేశానని స్పష్టం చేశారు. ఈనెల 22న మున్సిపల్ చైర్ పర్సన్ నుండి 29వ తేదీ సమావేశం నిర్వహించాలని ఆదేశాలు అందినట్లు తెలిపారు. తక్షణమే సంబంధిత విభాగాల కు చెందిన అంశాలను తయారుచేసి అజెండాలో పొందుపరచాలని అధికారులను ఆదేశించామన్నారు. కానీ తనకు తెలియకుండా అజెండాలో కొన్ని అంశాలను పొందుపరుస్తూ తన సంతకం లేకుండానే అజెండాను కౌన్సిల్ సభ్యులకు పంపిణీ చేశారన్నారు. ఈ విషయమై చైర్ పర్సన్ సిసిని ప్రశ్నించగా నాకు తెలిసిన సమాచారం మేరకు అజెండాను అందరికీ పంపించామని తన దృష్టికి తెచ్చారన్నారు. తనకు తెలియకుండా తన సంతకం లేకుండా అజెండాను ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించినట్లు తెలిపారు. తనకు తెలియకుండా అజెండాను పంపిణీ చేసిన సీసీపై చర్యలు తీసుకునే నిమిత్తం ఆర్డీకి పంపినట్లు తెలిపారు. మున్సిపల్ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ సెక్రటరీగా పనిచేస్తారని మున్సిపల్ చట్టాల పరిధిలో మున్సిపాలిటీ కి బాధ్యత వహిస్తారని కమిషనర్ తెలిపారు. అలాంటి కమిషనర్ కు అజెండా లోని అంశాలపై అనుమతి తప్పనిసరి అని అన్నారు కానీ తనకు తెలియకుండా ప్రిన్సిపల్ అజెండా తయారు కావడం దురదృష్టకరమన్నారు. కాగా ఈ విషయమై మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి మాట్లాడుతూ మున్సిపల్ సమావేశాన్ని కొనసాగించామని తెలిపారు. తనకు తెలియకుండా మున్సిపల్ కమిషనర్ తన సిసిని ఎందుకు మార్చారని అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా అర్థాంతరంగా సమావేశం నుండి వెళ్లిపోవడం సరికాదన్నారు. ప్రతి నెల అందరికీ సాధారణ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఇలాగే వ్యవహరిస్తున్నారని అన్నారు. మున్సిపల్ కమిషనర్ సమావేశాన్ని బాయ్ కాట్ చేసిన నేపథ్యంలో తిరిగి సమావేశాన్ని కొనసాగిస్తూ మున్సిపల్ అజెండాలో పొందుపరిచిన 22 అంశాలలో మూడింటిని వాయిదా వేస్తూ మిగతా అంశాలను కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు ప్రకటించారు.

# ఐవైఎం ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఉల్లంఘనలపై అవగాహన కార్యక్రమం




**నవంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** స్థానిక వినాయక నగర్ 4 రోడ్ల వద్ద ఐడియల్ యూత్ మూవ్‌మెంట్ (ఐవైఎం) ఆధ్వర్యంలో ట్రాఫిక్ వైలేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు రహదారి భద్రతపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహమ్మద్ షఫీ, ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, ఐవైఎం కడప జిల్లా అధ్యక్షుడు ఎస్. అబ్దుల్ రెహమాన్, యూనిట్ అధ్యక్షుడు ఇస్మాయిల్ జబీఉల్లా, జమా అతే ఇస్లామీ హింద్ ఉపాధ్యక్షులు షఫివుల్లా పాల్గొన్నారు. ట్రాఫిక్ సిఐ రాజ గోపాల్ మాట్లాడుతూ అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణం అని, యువత అధిక వేగాన్ని దూరం పెట్టాలని సూచించారు.సిగ్నల్ జంపింగ్, వ్రాంగ్ రూట్స్‌లో డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేయడం చట్టపరంగా నేరమని వివరించారు. సైలెన్సర్లలో మార్పులు, లౌడ్ ఎగ్జాస్ట్‌లు, అనవసర హారన్ వినియోగం ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తాయని తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగం డ్రైవింగ్ సమయంలో ప్రమాదాలను రెట్టింపు చేస్తుందని హెచ్చరించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలని, ప్రాణాలను కాపాడేదే ట్రాఫిక్ నియమాలు అని చెప్పారు. అధికారులు మాట్లాడుతూ, రహదారి ప్రమాదాల్లో ఎక్కువ భాగం ప్రజల నిర్లక్ష్యం వల్లనే జరుగుతాయని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఐవైఎం ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలో రహదారి భద్రతపై అవగాహన పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలను రాష్ట్రం మొత్తం 28 నవంబర్ నుండి 30 నవంబర్ వరకు చేస్తున్నారు అని తెలిపారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారందరూ ట్రాఫిక్ నియమాలను గౌరవంగా పాటించేందుకు ప్రతిజ్ఞ చేశారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ర్యాలీని విజయవంతం చేయండి

: డియంహెచ్ఓ డా.ఈబి.దేవి




**అనంతపురం, నవంబర్ 29 :(ప్రజాజ్యోతి ప్రతినిధి) –** డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించబోయే కార్యక్రమాలకు సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డియంహెచ్ఓ డా.ఈబి.దేవి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా గత సంవత్సరం నిర్వహించిన అవగాహనా కార్యక్రమాల గురించి వివరించారు. జిల్లాలో హెచ్ఐవి వ్యాధి తగ్గుముఖం పడుతోందని, భవిష్యత్తులో హెచ్ఐవి రహిత జిల్లాగా అనంతపురం జిల్లాను నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందుకొరకు జిల్లాలో ఉన్న హెచ్ఐవి ఎయిడ్స్ కార్యక్రమ సిబ్బందితోపాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉద్యోగులు అనేక రకాల ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. వీటితోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసీటీసీ కేంద్రాలలో ఉచితంగా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడం తోపాటు, హెచ్ఐవి ఉందని నిర్ధారణమైన వారికి ఏ.ఆర్.టి కేంద్రాల ద్వారా ఉచితంగా చికిత్స అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 1 నాడు అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ వద్ద నుండి అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ క్లాక్ టవర్ సుభాష్ రోడ్ మీదుగా సాగి సప్తగిరి సర్కిల్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయటంతో ముగుస్తుందని తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో హెచ్ఐవి నియంత్రణలో సమర్థవంతంగా పనిచేసిన ఉద్యోగులకు, సహకరించిన ఇతర అధికారులు, వ్యక్తులకు ప్రశంసా పత్రాలు ప్రధానం చేయటం జరుగుతుందని తెలిపారు. అలాగే అదే రోజు సాయంత్రం 6 గంటలకు క్యాండిల్ లైట్ విజిల్ కార్యక్రమం నిర్వహించి అనంతరం హెచ్ఐవితో జీవిస్తున్న వారితో జిల్లా అధికారులు సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హెచ్ఐవితో జీవిస్తున్న వారి పట్ల వివక్షను రూపుమాపేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగానికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ విభాగంగా ఎంపికయిందని, వైరల్ లోడ్ లాబొరేటరీ, స్టేట్ రిఫరెన్స్ లాబొరేటరీ లింక్ వర్కర్ స్కీం కూడా రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యాయని తెలిపారు. వీరికి డిసెంబరు 1వ తారీఖున విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఈ అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ విభాగం ప్రోగ్రాం మేనేజర్ వెంకటరతనం, రమణ, డెమో నాగరాజు, ఎచ్ఈఈఓ త్యగరాజు, డిప్యూటీ ఎచ్ఈఓ గంగాధర్, ఇతర సిబ్బంది పాల్గొనరు

# ఆల్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**అనంతపురం, నవంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి) –** ఆల్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ లో శనివారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు. నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో నిర్వహించిన డాక్టర్ తాలిమెరాన్ ఏఓ జూనియర్ బాలికల జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 25-26లో భాగంగా శనివారం కేరళ - గోవా మధ్య జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్ లో పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో జిల్లా కలెక్టర్ గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.- ఈ ఆల్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ లో దేశంలోని 16 రాష్ట్రాలు పాల్గొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్, మణిపూర్, తమిళనాడు, కర్ణాటక, జార?ండ్, బీహార్, కేరళ, ఒడిశా, గోవా, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ, మిజోరాం, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు టోర్నమెంట్ లో పాల్గొంటు న్నాయి. నవంబర్ 16 నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, కోటగిరి శ్రీధర్, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డేనియల్ ప్రదీప్, ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.



## చల్లని రాత్రుల్లో మానవత్వానికి వెచ్చదనం- మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**నవంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** చల్లని డిసెంబర్ రాత్రుల్లో వణుకుతున్న నిరుపేదలు, భిక్షాటన చేసేవారికి మానవత్వపు ముద్రను మిగిల్చుతూ మరోసారి తమ సేవా కార్యక్రమంతో మనసులను హత్తుకుంది.ప్రస్తుతం పెరుగుతున్న చలి కారణంగా రోడ్డుపై నిద్రించే అనేక మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా నగరంలోని దేవాలయాలు, దర్గాలు, రైల్వే స్టేషన్‌లు, రోడ్డుపక్క వీధులు వంటి అనేక ప్రాంతాల్లో అవసరమైన వారికి దుప్పట్లు పంపిణీ చేయబడింది. ఈ మహత్తర కార్యక్రమం ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణరావు కుమార్తె మోరే హరిణి పేరుతో నిర్వహించబడింది ం మానవతా భావాన్ని ప్రతిబింబించే స్ఫూర్తిదాయక ఆచరణగా నిలిచింది.“చిన్న సహాయం కూడా పెద్ద మార్పు తీసుకురాగలదు” అని ఛైర్మన్ మోరే లక్ష్మణరావు పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమంలో సుబహన్,అహమ్మద్ హుస్సేన్, మునీంద్రా,సురేష్ మరియు ఇతర వాలంటీర్లు స్ఫూర్తిదాయక పాత్ర పోషించారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చలిలో వణుకుతున్నవారికి వెచ్చదనం మాత్రమే కాక, జీవనానికి నమ్మకాన్ని కూడా అందించింది. ఒక్క చిరునవ్వు కూడా మన సేవకు గొప్ప ప్రతిఫలం,అని ఒక వాలంటీర్ హృదయపూర్వకంగా తెలిపారు.వెచ్చదనం పంచడం ద్వారా చలి మాత్రమే కాదు, మనసుల మధ్య దూరాలను కూడా కరిగించింది మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్.

## మండల స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు.





**కంబదూరు నవంబర్:29(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలోని ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండలంలోని ఉపాధ్యాయులంతా కలిసి శనివారం క్రీడా పోటీలు నిర్వహించారు. మండల విద్యాధికారులు ఉమాపతి, మదన్మోహన్, ఆదేశాల మేరకు మండల స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు నిర్వహించామని ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అమర్నాథ్ తెలిపారు. క్రికెట్, త్రో బాల్, పోటీలు నిర్వహించారు. పురుషులు క్రికెట్ నుంచి 16 మంది మహిళలు త్రోబల్, నుంచి 12 మంది మండల స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన వారిని నియోజకవర్గం లోక్రీడా పోటీలకు పంపించనున్నట్లు మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సంజీవ్ నాయుడు మీడియాకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అప్సర్, లలితమ్మ, వరలక్ష్మి, శివయ్య, మోహన్, దాదావలి, భాస్కర్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ




**నవంబర్ 29 డాక్టర్ ప్రతాప ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** స్థానిక రాయల్ కౌంటీలో భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా శనివారం 2026 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, ఎన్టీఆర్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ శివ చంద్ర రెడ్డి, మాజీ జిల్లా బిజేపి ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఒంటేరు భాస్కర్ రెడ్డి, 1వ పట్టణ అధ్యక్షుడు వంకదార నరేంద్ర రావు, ప్రధాన కార్యదర్శులు చెన్నా మోహన్, కుమార్, ముత్యాల శ్రీశ్రీ, సెక్రెటరీ హరికృష్ణ, లక్ష్మీ ప్రసన్న, వెంకటేశ్వర స్వామి కమిటీ మెంబర్ గుద్దేటి శివనాగిరెడ్డి, శివరాం, యజ్ఞవల్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి గ్రామ/మండల అనుబంధ విభాగాల నియామక కమిటీ సమావేశం



**నవంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రొద్దుటూరు రూరల్ కొత్తపల్లి గ్రామ పంచాయతీలోని వివేకానంద కాలనీ, సుందరయ్య కాలనీ, మీనాపురం గ్రామం లో మండల అనుబంధ విభాగాలు మరియు గ్రామ కమిటీల నిర్మాణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది . గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానీ కి తీసుకోవలసిన చర్యలపై చర్చించి తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల కన్వీనర్ మార్తాల ఓబుల్ రెడ్డి, గోపవరం ఉపసర్పంచ్ బీరం రాఘవ రెడ్డి, మేరీ,మండల సోషల్ మీడియా అధ్యక్షులు మద్దు సురేష్ ,యూనిట్ల అబ్జర్వర్లు , మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలకు బాధ్యతల కేటాయింపు, యువకులు, మహిళలు పాల్గొనడం జరిగింది.

## సందడి వీర ప్రతాప్ రెడ్డి నేత్రదానం ఇద్దరు అంధుల కు చూపు



**చింతకొమ్మ దిన్నె మండలం,** నరసన్న గారి పల్లి గ్రామానికి చెందిన సందడి వీర ప్రతాప్ రెడ్డి (58 సంవత్సరాలు) మరణించడం తో ఆయన భార్య రత్నకుమారి, కుమారుడు జనార్దన్ రెడ్డి,కోడలు రామసాయి అఖిల,కూతురు మీనాక్షి,అల్లుడు శివశంకర్ రెడ్డి, మనవరాలు వర్ణిక లు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహ సేవాసమితి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం జరిగింది. టెక్నీషియన్ ప్రశాంత్, ఎల్ వి ప్రసాద్ నేత్రాలయం మేనేజర్ రెడ్డిబాబు లు మృతుని స్వగృహం వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి పంపినట్లు రాజు తెలిపారు.ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలిసిపోయే నేత్రాలు దానం చేయదలచుకున్న వారు 9966509364 లేదా 9885339306 లకు సమాచారం ఇచ్చి అంధత్వం తో బాధ పడుతున్న అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యానికి ప్రతి కుటుంబం ముందుకు రావాలన్నారు.

# మాక్ అసెంబ్లీ ని విజయవంతంగా పూర్తిచేసుకుని వచ్చిన విద్యార్థినిని సన్మానించిన టమోటా వ్యాపారి పోతులూరు

**నవంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్ఫూర్తితో మాక్ అసెంబ్లీ లో ప్రతిపక్ష నేత వీర ఉదయశ్రీని ఘనంగా సన్మానించిన టమోటా మర్చంట్ పోతులూరు. అమరావతిలో జరిగిన విద్యార్థుల మాక్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా గిరిజన తండాల రహదారుల సమస్యలపై మాట్లాడి అందరి చేత మన్ననలు పొందిన శెట్టివారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పసల వీర ఉదయశ్రీని మైదుకూరు మున్సిపాలిటీలోని ఒకటవ వార్డు కేశ లింగాయ పల్లెకు చెందిన టిడిపి నాయకుడు టమోటా మర్చంట్ పసల పోతులూరు పాఠశాలలో విద్యార్థిని ఉదయశ్రీని శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. తన సొంత గ్రామానికి చెందిన విద్యార్థిని ప్రోత్సహించడానికి కొంత నగదును అందించారు. ఈ సందర్భంగా పోతులూరు మాట్లాడుతూ మా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్ఫూర్తితో ప్రతిభ ఉన్న వాళ్లను ప్రోత్సహించాలి అనే దృక్పథంతో జిల్లాలో ఎవరికి రాని అవకాశం మా గ్రామానికి చెందిన అమ్మాయికి రావడంతో అమ్మాయిని అభినందించే అవకాశం కలిగిందని ఆనందం వ్యక్తపరిచారు. ఉదయశ్రీని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ధైర్యంగా సామాజిక కార్యక్రమాలలో పోటీ




పరీక్షలలో పాల్గొనాలని సూచించారు. అమ్మాయి ప్రతిభా పాటవాలు చూపడంలో ప్రోత్సహించిన పాఠశాల హెడ్మాస్టర్ అహల్యబాయికి, ఉపాధ్యాయులకు విద్యార్థిని తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

# డిసెంబర్ 1న నంద్యాలలో ముస్లింల భారీ పాదయాత్ర : ముస్లిం ఐక్యవేదిక పిలుపు

**డోన్ ప్రజాజ్యోతి న్యూస్** ముస్లిం కమ్యూనిటీకి రాజకీయ రంగంలో సరైన ప్రాతినిధ్యం లభించేందుకు ప్రత్యేక రిజర్వేషన్ అవసరమని డిమాండ్ చేస్తూ ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 1న నంద్యాల్లో భారీ శాంతియుత పాదయాత్ర జరగనుందని నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎం. సుభాన్ వెల్లడించారు. డోన్ పట్టణంలోని షాది ఖానలో శనివారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సుభాన్ మాట్లాడుతూ ముస్లిం సమాజం అభివృద్ధికి, వారి సమస్యలు ప్రభుత్వ స్థాయిలో చర్చించబడేందుకు రాజకీయ రిజర్వేషన్ ఎంతో కీలకమని అన్నారు. దేశంలో పెద్దఎత్తున జనాభా ఉన్నప్పటికీ ముస్లింలకు రాజకీయంగా తగిన అవకాశాలు లభించక పోవడం విచారకరమని, ఈ అన్యాయ పరిస్థితిని మారుస్తేనే సమాజం సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. నంద్యాలలో నిర్వహించబోయే ఈ పాదయాత్ర అయ్యలూరు మిట్ట నుండి ప్రారంభమై, నూనపల్లె ఫ్లైఓవర్ బ్రిడ్జి, శ్రీనివాస సెంటర్, గాంధీ సర్కిల్, బస్టాండ్, బొమ్మలసత్రం ఫ్లైఓవర్ మార్గాల గుండా సాగనుంది. చివరకు కలెక్టర్ కార్యాలయం వద్ద ముగిసే ఈ పాదయాత్రలో జిల్లా కలెక్టరుకు అధికారిక వినతిపత్రాన్ని అందజేస్తామని తెలిపారు. ఇందులో ముస్లింలకు రాజకీయ రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆవశ్యకంగా కోరనున్నట్లు చెప్పారు. ఇందులో



నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం. సుభాన్, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు సేటు బాయ్ (నూర్ భాషా), ప్రధాన కార్యదర్శి చాంద్ బాషా, మీడియా అధ్యక్షుడు రియాజ్, సహాయ కార్యదర్శి గౌస్, మండల కార్మిక అధ్యక్షులు మౌలాలి, నియోజకవర్గ అధ్యక్షులు మౌలాలి, డోన్ ఉపాధ్యక్షులు నూర్ భాషా తదితరులు పాల్గొని ప్రజలను ఈ పాదయాత్రలో విస్తృతంగా పాల్గొనాలని ఆహ్వానించారు. నాయకులు మాట్లాడుతూ. ఈ పాదయాత్ర ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా కాదని, పూర్తిగా ముస్లిం కమ్యూనిటీ హక్కుల కోసం మాత్రమే నిర్వహిస్తున్న ప్రదర్శన అని పేర్కొన్నారు. సమాజంలో విద్య, ఉపాధి, అభివృద్ధి అవకాశాలు పెరగాలంటే రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం కీలకమని, అందుకే అన్ని వర్గాల ముస్లింలు ఈ పాదయాత్రకు స్పందించాలన్నారు.

# వికలాంగుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోండి.

**అసిస్టెంట్ డైరెక్టర్‌కు వినతిపత్రం.**
**జజ్జరి మరియదాసు , ఎన్. సుధాకర్ నేతృత్వంలో వికలాంగుల సంఘాల ప్రతినిధుల భేటీ.**
**50 స్కూటీలు ప్రతి నియోజకవర్గానికి మంజూరు చేయాలి.**
**అర్హులకు పారదర్శకంగా ప్రయోజనాలు అందించాలని విజ్ఞప్తి.**

**శిరివెళ్ళ : ప్రజా జ్యోతి** ప్రపంచ వికలాంగుల దినోత్స వం సందర్భంగా వికలాంగుల సమస్యల పరిష్కారానికి సంబంధించి పలు కీలక అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వికలాంగుల సంఘాల ప్రతినిధులు శనివా రం ఉమ్మడి జిల్లా వికలాంగుల అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా ను కలిశారు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు ఎన్. సుధాకర్ మరియు వికలాంగుల ఆదరణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు జజ్జరీ మరియదాసు ఆధ్వ ర్యంలో జరిగిన ఈ భేటీలో వికలాంగుల సంక్షేమానికి సంబంధించిన పలు అభ్యర్థ నలు సమర్పించారు. నాయ కులు ముఖ్యంగా త్రీ – వీలర్ స్కూటీల మంజూరు , పాత శాతం ఆధారిత సదరం సర్టిఫికెట్ల పునరుద్ధరణ , వయోపరిమితిని 45 నుండి 55 సంవత్సరాలకు పెంచడం , నంద్యాలలో ఎ.డి కార్యాల యం ఏర్పాటు , ప్రభుత్వ నిధులతో ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహణ , ప్రతి నియోజకవర్గానికి 50 త్రీ–వీలర్ స్కూటీల మంజూరు, నంద్యా ల్లో వికలాంగుల సంక్షేమ హాస్టల్ ఏర్పాటు వంటి అంశా లను ప్రతిపాదించారు. పైన తెలిపిన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమాకు అందజేశారు. అలాగే అర్హులైన వికలాంగులకు నిష్పక్షపాతంగా వాహనాలను మంజూరు చేయాలని వారు కోరారు. నాయకులు ఉంచిన అభ్యర్థ నలను అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా శ్రద్ధగా చదివి ,



సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు జజ్జరి మరియ దాసు చెప్పారు. ఈ సమా వేశంలో దివాకర్ రెడ్డి , లాయర్ గోపాల్ మరియు వికలాంగుల సంఘాల ప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

# దిత్వి తుఫాను ప్రభావం: పంటల రక్షణకు అప్రమత్తంగా ఉండాలి

**రాయలసీమలో భారీ వర్షాల కారణంగా రైతులకు సూచనలు**
**వెంకటేశ్వరపురం గ్రామంలో ‘ రైతన్న మీకోసం ’ కార్యక్రమంవరి , జొన్న , మొక్కజొన్న పంటల్లో ప్రత్యేక జాగ్రత్తలు**
**ముందస్తు చర్యలు తీసుకుంటే పంట నష్టం తగ్గించుకోవచ్చు**
**మండల వ్యవసాయ శాఖ అధికారి ఇ. సుధాకర్**

**శిరివెళ్ళ : ప్రజా జ్యోతి** దిత్వి తుఫాను ప్రభావంతో రాబోయే రోజుల్లో రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని , ప్రత్యేకంగా పంటల రక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి ఈ. సుధాకర్ సూచించారు. “ రైతన్న మీకోసం ” కార్యక్రమం లో భాగంగా శిరివెళ్ల మండల పరిధిలోని మజరా గ్రామమైమ వెంకటేశ్వర పురం లో నిర్వహించిన రైతుల అవగాహన సమావేశంలో వ్యవసాయా ధికారి సుధాకర్ పాల్గొని పంటలపై వర్షాల ప్రభావం, జాగ్రత్తలు , నివారణ చర్యలపై విస్తృతంగా వివరించారు. రైతులకు ప్రయోగాత్మకంగా ఎలా చర్యలు తీసుకోవాలనే దానిపై ఆయన ప్రత్యక్షంగా వివరించడం ద్వారా రైతుల వద్ద నుండి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ఏ.ఓ సుధాకర్ వరి మొక్కజొన్న జొన్న పంటలలో తీసుకోవాల్సిన



జాగ్రత్తలు , సూచనలు రైతులకు వివరించారు. వరి పంటలో జాగ్రత్తలు సుధాకర్ సూచనలు కోత దశలో ఉన్న వరి అకాల వర్షాలకు నేలమీద పడిపోవడం సాధారణమని, ఈ పరిస్థితిలో దాన్యం మిల్లింగ్ సమయంలో విరిగిపోవడం ( బ్రేకేజీ ) శాతం ఎక్కువగా ఉంటుందని సూచించారు. వర్షానికి తడిసిన వరి చేనుల్లో నీరు నిల్వ ఉండకుండా తక్షణమే కాలువలు ఏర్పాటు చేయాలని సూచించారు. పనలు మొలకెత్తకుండా ఉండేందుకు 5% ఉప్పు ద్రావణాన్ని చేనులపై పిచికారీ చేయాలని పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులు అనిశ్చితంగా ఉన్నందున కోత దశకు చేరుకున్న పంటను ఆలస్యం చేయకుండా వీలైనంత త్వరగా కోయడం రైతులకు మేలు చేస్తుందన్నారు. జొన్న పంటలో జాగ్రత్తలు జొన్న పంటలో నీరు నిల్వ ఉండడం పంట వృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తుందని , అందుకే పొలాల్లో నిల్వ ఉన్న నీటిని వీలైనంత తొందరగా బయటకు పంపించాలని ఆయన సూచించారు. ఎకరాకు 2030 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్ పైపాటు చల్లితే మొక్కలు తిరిగి నిలబడటానికి దోహదం చేస్తుందని చెప్పారు. పొలం ఇంకా తడిగా ఉన్నట్లయితే 2% యూరియా లేదా లీటరు నీటికి 510 గ్రాముల 19:19:19 ఎరువును కలిపి పైపాటు పిచికారీ చేయడం వల్ల మొక్కలకు తక్షణ పోషకాలు అందుతాయని వివరించారు. మొక్కజొన్న పంటలో జాగ్రత్తలు తుఫాను సమయంలో మొక్కజొన్న పంటలో తెగుళ్ల ప్రబలింపు అధికమవుతుందని వ్యవసాయా ధికారి హెచ్చరించారు. పొలాల్లో ఉన్న నీటిని అంతర్గత కాలువల ద్వారా వెంటనే బయటకు పంపాలని తెలిపారు. టర్సికం ఆకు ఎండు తెగులు లక్షణాలు కనిపిస్తే , ప్రొపికోనజోల్ ఏ 1 మిల్లీ/లీటర్ నీరు లేదా ఆజాక్సిస్ట్రోబిన్ ం డైఫెనుకోనజోల్ ఏ 1 మిల్లీ/లీటర్ నీటితో పిచికారీ చేయటం తప్పనిసరి అన్నారు. వర్షాల అనంతరం పంట తీరు పరిశీలిస్తూ ప్రతి రెండు రోజులకు ఒకసారి పర్యవేక్షణ చేయాలని సూచించారు. దిత్వి తుఫాను వంటి వాతావరణ మార్పులు అనివార్యమని , అయితే సమయానికి జాగ్రత్తలు తీసుకుంటే పంట నష్టాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని , రైతులు సూచించిన చర్యలను తప్పనిసరిగా పాటించాలని సుధాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది , రైతులు , గ్రామస్థులు పాల్గొని పంటల రక్షణపై వివరణాత్మక సమాచారం పొందారు. కొందరు రైతులు తమ సందేహాలను వ్యక్తం చేయగా , ఏ.ఓ సుధాకర్ వాటికి సమాధానాలు తెలిపారు.


## మండల తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నారంగి సింహాచలం.




**అనంతగిరి మండలం. నవంబర్ 29. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎంపికలో భాగంగా అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీగా రేగుల పాలెం గ్రామానికి చెందిన నారంగి సింహాచలమును నియమించడం జరిగిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు శనివారం నాడు స్థానిక విలేకరులకు కలిసి తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జి దొర ఆదేశాల మేరకే ఎంపిక ప్రక్రియ జరిగిందన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న తూర్పు కాపు రాష్ట్ర అధ్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు

**– కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన సాయిబాబు నాయుడు దంపతులు**




**పొందూరు,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు రాయిపిల్లి రాంబాబు కుమార్తె నిశ్చితార్థ వేడుకలో జి సిగడాం మండలం పెంట గ్రామానికి చెందిన రాష్ట్ర తూర్పు కాపు అద్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు తన సతీమణి మక్కా తులసి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం కాబోయే నూతన వధూ వరులకు సాయిబాబు నాయుడు శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వచనాలు అందజేశారు. ఈయనతో పాటు తూర్పు కాపు సంఘ నేతలు , ఇరు పార్టీకి చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మహిళా భద్రత’పై సి.కె. దిన్నె సి.ఐ బాలమద్దిలేటి ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు




**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి నవంబర్ 29**ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు, సి.కె. దిన్నె పి.ఎస్ పరిధిలో ‘మహిళా భద్రత’పై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా సి.కె. దిన్నె సి.ఐ బాలమద్దిలేటి మరియు పోలీస్ సిబ్బంది రద్దీ ప్రాంతాల్లో ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు చేశారు. ప్రముఖంగా ఊటుకూరు సర్కిల్ సహా పలు ప్రాంతాల్లో ‘మహిళల రక్షణ మన బాధ్యత, రక్షణ పొందడం వారి హక్కు’ అనే నినాదంతో భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ పోస్టర్లలో ఆపద పరిస్థితుల్లో ఉపయోగపడే అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్లను స్పష్టంగా ప్రదర్శించారు: డయల్ 112 అత్యవసర సహాయం చైల్డ్ లైన్ 1098 పిల్లల రక్షణ గృహ హింస 181 మహిళల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ మహిళా వేధింపులు 1091 సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930 సైబర్ మిత్ర సైబర్ భద్రత సలహాలు ఈ కార్యక్రమం ద్వారా మహిళల భద్రతపై సామాజిక అవగాహన పెంపొందించడం, అత్యవసర సమయాల్లో సులభంగా సహాయం అందేలా చేయడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు

## డోన్‌లో తంసప్ బాటిల్‌లో బొద్దింక కలకలం



**డోన్ ప్రజాజ్యోతి న్యూస్** డోన్ పట్టణంలో బాటిల్ సాఫ్ట్ డ్రింక్ కొనుగోలు చేసిన ఒక వినియోగదారుడు బాటిల్‌లో బొద్దింక కనిపించడంతో కలకలం రేగింది. స్థానిక వినియోగ దారుల అభ్యంతరాలను రేకెత్తించిన ఈ ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం, డోన్ పట్టణం శ్రీనివాస నగర్‌కి చెందిన ఇంద్ర కిషోర్ 25-11-2025న స్థానిక దుకాణం వద్ద కొనుగోలు చేసిన తంసప్ బాటిల్‌ను తెరవడానికి ముందు లోపలి భాగం పరిశీలించగా అందులో బొద్దింక వంటి క్రిమి కనిపించింది. వెంటనే ఆయన ఈ విషయం గురించి కుటుంబ సభ్యులతో పాటు ఇతరులకు తెలియజేయగా స్థానికంగా చిన్న కలకలం చెలరేగింది. ఈ ఘటనపైవినియోగదారుడు అధికారికంగా వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. కచ్చితమైన హైజీన్ నిబంధనలు పాటించకుండా ఇలాంటి పొరపాట్లు జరగడం కంపెనీల నిర్లక్ష్యాన్ని చూపిస్తున్నాయి. అని స్థానికులు అభిప్రాయపడ్డారు. తంసప్ తయారీదారు సంస్థపై సంబంధిత శాఖలు విచారణ చేపట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్లు పెరుగుతున్నాయి. వినియోగదారుల హక్కులు, ఆహార భద్రతా చట్టాల ప్రకారం కంపెనీపై కేసులు నమోదు చేసే అవకాశమూ ఉంది. ఈ ఘటనతో స్థానికంగా సాఫ్ట్‌డ్రింక్‌ల నాణ్యతపై కూడా ప్రశ్నలు తలెత్తాయి.



# బన్నీ గడప ముందు బడా డైరెక్టర్లు



పుష్ప, పుష్ప 2 చిత్రాలలో అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. అంతకు ముందు వరకు సౌత్ ఇండస్ట్రీకే పరిచయం ఉన్న బన్నీ..పుష్ప చిత్రంతో నార్త్ ఆడియన్స్‌కి బాగా దగ్గరయ్యాడు. ఇప్పుడు అల్లు అర్జున్ సినిమా అంటే.. బాలీవుడ్ సైతం ఆసక్తికరంగా ఎదురు చూస్తుంది. బన్నీ కూడా పాన్ ఇండియా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకోనే కథలను ఎంచుకుంటున్నాడు. తన తదుపరి చిత్రాన్ని అట్లీతో ప్రకటించాడు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వచ్చే ఏడాదిలో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. ఈ చిత్రం తర్వాత బన్నీ ఏ దర్శకుడితో సినిమా చేస్తాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం బన్నీతో సినిమా చేసేందుకు పలువురు బడా డైరెక్టర్లు లైన్‌లో ఉన్నారు.

అందులో ముందు వరుసలో ఉన్నది త్రివిక్రమ్ శ్రీనివాస్. పుష్ప 2 చిత్రం తర్వాత బన్నీ.. త్రివిక్రమ్‌తోనే సినిమా చేయాల్సి ఉంది. నిర్మాత నాగవంశీ ఈ విషయాన్ని అధికారికంగా కూడా ప్రకటించారు. అయితే అల్లు అర్జున్ సడెన్‌గా అట్లీ వైపు మొగ్గు చూపాడు. ఆ తర్వాత త్రివిక్రమ్ అదే కథతో ఎన్టీఆర్‌తో సినిమా చేస్తాడనే పుకార్లు వచ్చాయి కానీ..దీనిపై ఇప్పటికీ క్లారిటీ రాలేదు. త్రివిక్రమ్ ఆ కథను బన్నీతో చేసేందుకే ఆసక్తి చూపిస్తున్నాడట. మరోవైపు యానిమల్ తర్వాత సందీప్ రెడ్డి ప్రభాస్‌తో సినిమా ప్రకటించాడు. అదే సమయంలో అల్లు అర్జున్‌తోనూ ఓ సినిమా ఉంటుందని చెప్పాడు. ప్రస్తుతం అట్లీ సినిమాతో బన్నీ.. ప్రభాస్ స్పిరిట్ చిత్రంలో సందీప్ బిజీగా ఉన్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చే మూవీకి కాస్త టైం పట్టే అవకాశం ఉంది. అయితే త్రివిక్రమ్, సందీప్‌తో పాటు తాజాగా మరో దర్శకుడి పేరు కూడా బన్నీ ఖాతాలో చేరింది. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కూడా అల్లు అర్జున్‌తో సినిమా తీసేందుకు ఆసక్తి చూపిస్తున్నారట. ఇప్పటికే లోకేష్ కనగరాజన్ బన్నీకి కథ వినిపించాడట. వీరిద్దరి కాంబినేషన్ దాదాపు సెట్ అయినట్లేనని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది. వీరితో పాటు ప్రశాంత్ నీల్, సంజయ్ లీలీ భన్సాలీ కూడా బన్నీ కోసం కథలను సిద్ధం చేసుకున్నారట. మరి వీరిలో బన్నీ ఎవరికి చాన్స్ ఇస్తారనేది కొద్ది రోజుల్లో క్లారిటీ వస్తుంది. ప్రస్తుతం బన్నీ తన ఫోకస్ అంతా అట్లీ సినిమాపైనే పెడుతున్నాడు. రూ.700 కోట్ల బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతోపాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు.

# దిగజారిపోయేలా కనిపిస్తానంటే ఒప్పుకోను

ఊహలు గుసగుసలాడే, సుప్రీం, జై లవకుశ, తొలి ప్రేమ, టచ్ చేసి చూడు.. ఇలా తెలుగులో బోలెడన్ని సినిమాలు చేసింది హీరోయిన్ రాశీఖన్నా.. కానీ, ఈమధ్య తెలుగులో కంటే పరభాషా చిత్రాలతోనే ఎక్కువ బిజీగా ఉంటోంది. ప్రస్తుతం ఈ బ్యూటీ తెలుగులో ఉస్తాద్ భగత్ సింగ్ అనే ఏకైక మూవీ చేస్తోంది. హిందీలో 120 బహదూర్ మూవీతో ఇటీవలే ప్రేక్షకుల్ని పలకరించింది.

అలాంటివాటికి నో

ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బ్యూటీ.. ఒక మెట్టు దిగి చీప్ పాత్రలు చేసే ప్రసక్తే లేదని తెగేసి చెబుతోంది. రాశీ ఖన్నా మాట్లాడుతూ.. దక్షిణాదిన నేను ఎన్నో కమర్షియల్ సినిమాలు చేశాను. ఓ అడుగు ముందుకేసి హిందీలో బలమైన పాత్రల్నే చేయాలనుకున్నాను. కమర్షియల్ సినిమాలు చేయడం ఇష్టమే.. కానీ, దానికి కూడా లిమిట్ ఉంటుంది. ఒక్కో యాక్టర్‌కు ఒక్కో రకంగా పరిమితులు ఉంటాయి. నావరకు వస్తే నన్ను చీప్‌గా చూపించే పాత్రలు చేసేందుకు నేను ఒప్పుకోను. ఆ పాత్ర నేను పెట్టుకున్న నిబంధనలను దాటడంతోపాటు, అందులో నేను మరింత దిగజారిపోయినట్లు కనిపిస్తానంటే మాత్రం వెంటనే నో చెప్పేస్తా.. అని రాశీ చెప్పుకొచ్చింది. ఈ బ్యూటీ తెలుగులో చివరగా 'తెలుసు కదా' సినిమాలో మెప్పించింది.

# టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన భాగ్యశ్రీ బొర్సే .. సినిమాల కంటే పెళ్లి రూమర్లే ఎక్కువ!



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ భాగ్యశ్రీ బొర్సే ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశం అవుతోంది. ఇప్పటివరకు నాలుగు సినిమాలు చేసిన ఆమెకీ అన్ని ఫ్లాప్స్ వచ్చినప్పటికీ క్రేజ్ మాత్రం ఆకాశాన్నంటుతోంది. అందం, స్టైల్, యాక్టింగ్‌తో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న భాగ్యశ్రీ తాజాగా తన కెరీర్‌లో తొలి విజయాన్ని అందుకుని మళ్లీ స్పాట్‌లైట్‌లోకి వచ్చారు. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన భాగ్యశ్రీ మొదట బాలీవుడ్‌లో అడుగుపెట్టారు.తెలుగు ప్రేక్షకులకు ఆమెను పరిచయం చేసిన చిత్రం మిస్టర్ బచ్చన్. తొలి మూవీనే ఫ్లాప్ అయినా, ఆమె లుక్స్‌కు మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. తర్వాత వచ్చిన కింగ్‌డమ్ కూడా నిరాశపరిచింది. తర్వాత దుల్కర్ సల్మాన్ హీరోగా వచ్చిన కాంతలో నటించిన ఆమె, లుక్స్‌కు మంచి ప్రశంసలు అందుకున్నా ఆ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద నిలదొక్కుకోలేదు. అయితే మొదటి నుండి బాగానే కష్టపడిన సక్సెస్ రాలేదు. ఎట్టకేలకి ఇప్పుడు భాగ్యశ్రీకి మొదటి సక్సెస్ దక్కింది. రామ్ పోతినేని హీరోగా వచ్చిన ఆంధ్రా కింగ్లో ఆమె మహాలక్ష్మి పాత్రలో నటించి ప్రేక్షకులను మెప్పించింది. రెట్రో లుక్‌లో అచ్చం తెలుగమ్మాయిలా కనిపించిన భాగ్యశ్రీపై ప్రశంసలు వెల్లువెత్తాయి. కాగా, రామ్‌తో ఆమె కెమిస్ట్రీ కూడా సినిమాకి పాజిటివ్‌గా మారింది. ఇదిలా ఉండగా, సోషల్ మీడియాలో భాగ్యశ్రీ పెళ్లి గురించి అకస్మాత్తుగా చర్చ మొదలైంది. రామ్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నారన్న రూమర్స్ కొంతకాలంగా నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.ఈ క్రమంలో ఆంధ్రా కింగ్ ప్రమోషన్స్‌లో రామ్, భాగ్యశ్రీ స్పందించారు. మేము కేవలం మంచి స్నేహితులు మాత్రమే అని స్పష్టంగా చెప్పినా రూమర్లు మాత్రం ఆగలేదు. అయితే కొందరు నెటిజన్స్ "ఇప్పుడే పెళ్లి ఎందుకు?" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పుడే కెరీర్ సెట్ అవుతున్న సమయంలో పెళ్లి చేస్తే ఇబ్బందులు రావచ్చు అని అంటున్నారు. అనవసర చర్చలు ఆపండి అని సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నారు. మొత్తం మీద అనేక రూమర్స్ నడుమ భాగ్యశ్రీ బొర్సే ప్రస్తుతం కెరీర్‌పై ఫోకస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆమె పెళ్లి గురించి వస్తున్న చర్చలు, రూమర్లు వాస్తవానికి దూరంగా ఉన్నాయని సినీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# ఆరు నెలలు ప్రభాస్‌ను దాచేస్తున్న సందీప్ వంగా? 'స్పిరిట్' లుక్ కోసమేనా!



ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రానున్న మోస్ట్-అవైటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం 'స్పిరిట్' గురించి ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఇటీవల మొదలవ్వగా, దర్శకుడు సందీప్ వంగా ప్రభాస్ లుక్ విషయంలో అత్యంత గోప్యత పాటిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం 'స్పిరిట్' సినిమాలోని ప్రభాస్ పాత్ర లుక్‌ను అభిమానులకు సర్‌ప్రైజ్‌గా ఉంచాలని సందీప్ వంగా గట్టిగా నిర్ణయించుకున్నారు. అందుకే, ఈ లుక్ లీక్ అవ్వకుండా ఉండేందుకు, రాబోయే ఆరు నెలల పాటు ప్రభాస్‌ని పబ్లిక్ ఈవెంట్స్‌కు దూరంగా ఉండాలని ఆయన కోరినట్లు సమాచారం. పబ్లిక్ ఈవెంట్లు, ఎయిర్‌పోర్ట్‌లలో ప్రభాస్ కనిపిస్తే, ఆయన లుక్‌ను అభిమానులు లేదా మీడియా ఫొటోలు తీసే అవకాశం ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, కొన్ని నెలల పాటు ఎలాంటి ప్రచార కార్యకలాపాలు లేదా బహిరంగ కార్యక్రమాలకు హాజరు కాకూడదని ప్రభాస్, సందీప్ వంగా నిర్ణయించుకున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నిర్ణయం ప్రభాస్ అభిమానులను కొంత నిరాశపరిచినా సందీప్ వంగా ప్రభాస్‌ను ఏ విధంగా ప్రెజెంట్ చేయబోతున్నారో చూడాలనే ఉత్సాహం మాత్రం వారిలో ఎక్కువగా ఉంది. 'స్పిరిట్' చిత్రంలో త్రిప్తి డిమ్రీ కథానాయికగా నటిస్తుండగా, వివేక్ ఒబెరాయ్, ప్రకాశ్ రాజ్, కాంచన ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రం 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

# ప్రభాస్ 'స్పిరిట్'లో కాజోల్ దేవగణ్?



పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'స్పిరిట్'. ఈ చిత్రం మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ఇటీవల పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుటుం డగా.. ఈ ప్రాజెక్ట్ గురించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం జోరుగా వినిపిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్ కాజోల్ దేవగణ్ కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. 'స్పిరిట్' చిత్రంలో మొదట హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ నటి కరీనా కపూర్ పేరు వినిపించినప్పటికీ, ఆమె ఆ రూమర్‌లను ఖండించారు. ఇప్పటికే ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిప్తి డిమ్రీ ఎంపికయ్యారు. తాజాగా అందిన సమాచారం ప్రకారం, 'స్పిరిట్'లో ఒక శక్తివంతమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ రెడ్డి వంగా బాలీవుడ్ నటి కాజోల్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. కాజోల్‌కి కూడా స్క్రిప్ట్ బాగా నచ్చిందని ఆమె ఈ ప్రాజెక్ట్‌లో భాగమవడానికి పాజిటివ్‌గా స్పందించినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ వార్త నిజమైతే, 'స్పిరిట్' కాజోల్‌కు మొదటి తెలుగు సినిమా కానుంది. ఆమె ఇంతకుముందు కొన్ని తమిళ చిత్రాలలో నటించినప్పటికీ, తెలుగులో ఇప్పటివరకు నటించలేదు. కాజోల్ లాంటి నటి 'స్పిరిట్' టీంలో చేరితే, ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత బలం, క్రేజ్ వస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం ఈ వార్తపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com